# ప్రజాస్వరం
PRAJASWARAM తెలుగు దినపత్రిక

MHR TV

మెదక్ | సంపుటి: 19 సంచి05 | శనివారం, 06 సెప్టెంబర్ 2025 | పేజీలు: 06 వెల: రూ.1

Circulated By: Hyderabad-Medak-Sangareddy-Nalgonda-Warangal-Nizamada-Vijayawada-Guntur-Vizag Adilabad Kurnool | www.prajaswaramdaily.com




వాళ్లకు టీచర్లను నియమించాలన్న సోయిలేదు
ప్రజా ప్రభుత్వంలోనే నియామకాలు, ప్రమోషన్లు
చక్కదిద్దేందుకే విద్యాశాఖ నా దగ్గరే పెట్టుకున్నా
టీచర్లంతా బడుల్లోనే మిడ్ డే మీల్స్ తినాలి
అప్పుడే ఫుడ్ పాయిజన్ ఘటనలు ఆగుతయ్
ఏటా విదేశాలకు 200మంది టీచర్లకు స్టడీ టూర్
విద్యాభివృద్ధితోనే మూడుసార్లు కేజ్రీవాల్ సీఎం అయ్యారు
స్టూడెంట్స్ విషయంలో ఆ బాధ్యత టీచర్లదే
టీచర్స్ డే వేడుకల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

బాగా పనిచేస్తే

# రెండోసారి సీఎం అవుతా

## పదేళ్లలో విద్యా శాఖ అస్తవ్యస్తం

**హైదరాబాద్, ప్రజాస్వరం :**

హైదరాబాద్ శిల్పారామంలో జరిగిన గురు పూజోత్సవం 2025 కార్యక్రమంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. ముఖ్యమంత్రులు చాలా మంది రెవెన్యూ, ఆర్థిక శాఖ, నీటిపారుదల శాఖలని తమ దగ్గర పెట్టుకుంటారని.. కానీ తాను మీ సోదరుడిగా విద్యాశాఖను దగ్గర పెట్టుకున్నానని సీఎం రేవంత్ అన్నారు. తానే స్వయంగా విద్యాశాఖను పర్యవేక్షిస్తున్నట్లు చెప్పారు. విద్యా శాఖలో సమస్యలు అర్థం చేసుకుని పరిష్కరించే ప్రయత్నం చేస్తున్నట్లు రేవంత్ చెప్పుకొచ్చారు.

**'పదేళ్లలో విద్యా శాఖ అస్తవ్యస్తమైంది'**

గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో విద్యా శాఖ అస్తవ్యస్తమైందని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. 'కేజీ టూ పీజీ ఉచిత విద్య అందిస్తామని చెప్పి పదేళ్లు గడిచింది. మరి అది అమలు జరిగిందా అనేది మీరే ఆలోచించుకోవాలి. తెలంగాణ ఉద్యమంలో ప్రతీ పల్లెకు జై తెలంగాణ నినాదాన్ని చేరవేసింది ఉపాధ్యాయులే. ఆనాడు బడికి వచ్చే పిల్లల్నే కాదు తల్లిదండ్రులను ప్రభావితం చేసి ఉద్యమం వైపు నడిపించింది ఉపాధ్యాయులే. పదేళ్లుగా టీచర్ల బదిలీలు జరగలేదు. 2017 నుంచి టీచర్ల నియామకాలు జరగలేదు. మా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే కేవలం 55 రోజుల్లో 11 వేల టీచర్ల నియామకాలు పూర్తి చేశాం. డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచాలన్న ..మిగతా 2లో

# వినాయక నిమజ్జనానికి 10 లక్షల మంది

రెండు షిఫ్ట్‌ల్లో బందోబస్తు డ్యూటీ
వినాయక విగ్రహాలు వచ్చే రూట్లో ట్రాఫిక్ ఆంక్షలు
ప్రత్యామ్నాయ మార్గాలు ఎంచుకోవాలి
ట్రాఫిక్ జాయింట్ సీపీ జోయల్ డెవిస్

**తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :**

హైదరాబాద్ ట్రాఫిక్ జాయింట్ సీపీ జోయల్ డేవిస్ శనివారం నిర్వహించనున్న వినాయక నిమజ్జనంపై మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హైదరాబాద్ గణేష్ పండగ చాలా ముఖ్యమైనదని, ఇరవై వేల గణేష్ విగ్రహాలు నిమజ్జనం అవుతాయన్నారు. నిమజ్జనం సాఫీగా జరగడానికి అన్ని విభాగాలతో సమన్వయం చేసుకుంటున్నట్లు చెప్పారు. వినాయక నిమజ్జనం తమకు ఛాలెంజింగ్ అని బందోబస్తు కోసం నెల రోజుల ముందు నుంచే ప్రిపరేషన్ స్టార్ట్ అవుతుందని తెలిపారు. రూట్ ఇన్స్‌పెక్షన్స్ చేసి ఆయా విభాగాలకు అవసరమైన సూచనలు ముందుగానే చేశామన్నారు. విగ్రహాలు ..మిగతా 2లో



# అమెరికన్లను వణికించే ఫొటో ఇది

మోదీ, పుతిన్, జిన్ పింగ్ ల ఫొటోపై అమెరికా కామెంటేటర్ వ్యాఖ్య
నూతన ప్రపంచ వ్యవస్థకు సంకేతమని వెల్లడి
ట్రంప్ సుంకాల నేపథ్యంలో చైనాకు దగ్గరవుతున్న భారత్
అమెరికాకు సవాలుగా పుతిన్, జిన్ పింగ్ స్నేహం



02

# ఎమ్మెల్యేలు కోరుకుంటే.. మళ్లీ రేవంత్‌రెడ్డే సీఎం

వచ్చే ఎన్నికల్లో రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికలకు : మహేశ్ కుమార్ గౌడ్
మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను కలుపుకొని వెళుతున్నామన్న టీపీసీసీ చీఫ్
సీబీఐలో లొసుగులు ఉన్న మాట వాస్తవమే



02



# ఫాంహౌస్‌లో కేసీఆర్ హోమం

గణపతి హోమం నిర్వహించిన కేసీఆర్
భార్యతో కలిసి హోమంలో పాల్గొననున్న బీఆర్ఎస్ అధినేత
గత ఐదు రోజులుగా ఫామ్ హౌస్ లోనే కేటీఆర్

**తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :**

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కు దైవ భక్తి ఎక్కువనే విషయం తెలిసిందే. హోమాలపై ఆయనకు ఎంతో నమ్మకం. ఇప్పటికే ఆయన ఎన్నో సార్లు పలు రకాల హోమాలను ..మిగతా 2లో


# నెగెటివ్ మైండ్‌సెట్‌తో ఉంటే అభివృద్ధి ఎలా సాధ్యం

మేడిగడ్డ మూడు పిల్లర్లకే కాంగ్రెస్ రాద్ధాంతం చేస్తోందని హరీశ్ విమర్శ
ఏడాదిన్నరగా ప్రభుత్వం ఏం చేస్తోందని నిలదీత
హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ కుప్పకూలిందని ఆరోపణ



**హైదరాబాద్, ప్రజాస్వరం :**

రాష్ట్ర ప్రయోజనాలు, రైతుల ప్రయోజనాలు దెబ్బ తినే విధంగా రాజకీయాలు చేయకూడదని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు (Harish Rao) అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేయడంపై దృష్టి సాధించకుండా గూగుల్ ప్రచారంపై దృష్టిపెట్టడం దురదృష్టకరమని చెప్పారు. కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ అనేక అద్భుతాలు సాధించిందని తెలిపారు. పాలకులే ..మిగతా 2లో



# డొనాల్డ్ ట్రంప్ తీరుపై పుతిన్ ఫైర్

ఇంకా ఏ కాలంలో ఉన్నారంటూ విమర్శ
ఇండియా, చైనాలపై భారీగా సుంకాలు విధించడం సరికాదని వ్యాఖ్య
భాగస్వాములతో ప్రవర్తించే తీరు ఇది కాదంటూ మండిపాటు
వలసవాద కాలం నాటి పద్ధతులు ఇప్పుడు పనిచేయవంటూ ఎద్దేవా

02

# నిరసన తెలపడం రాజ్యాంగం కల్పించిన హక్కు

పాలన చేతకాని కాంగ్రెస్ ప్రజలకు క్షమాపణ చెప్పాలి
సుప్రీంకోర్టు తెలంగాణలో జరిగిన ఫిరాయింపులపై స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది
రాబోయే ఆరు నెలల్లో ఉప ఎన్నికలు వస్తాయి
పోచారం బాన్స్‌వాడలో ఓడిపోవడం ఖాయం
స్పీకర్ నిర్ణయం తీసుకోకపోతే మరోసారి సుప్రీం వెళ్తాం
పోచారం పదవి పోయేవరకు న్యాయపోరాటం కొనసాగిస్తాం



**హైదరాబాద్,ప్రజాస్వరం :**

ప్రజాస్వామ్యంలో నిరసన తెలపడం రాజ్యాంగం కల్పించిన హక్కు అనే విషయం.. అదే రాజ్యాంగంపై ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసిన రేవంత్ రెడ్డికి తెలియదా...? అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిలదీశారు. అబద్ధపు హామీలు, గారడీ గ్యారెంటీలను నమ్మి కాంగ్రెస్ పార్టీకి ఓటేసిన పాపానికి తమ చెప్పుతో తామే కొట్టుకునే దుస్థితి వచ్చిందని ఎల్లారెడ్డిపేట మండలకేంద్రానికి చెందిన రైతు లక్ష్మణ్ యాదవ్ తన గోసను వెల్లగక్కితే ..మిగతా 2లో



# నిరసన తెలపడం రాజ్యాంగం కల్పించిన హక్కు

**మొదటిపేజీ తరువాయి**

అక్రమ కేసుల పేరిట వేధిస్తారా..? అని ప్రశ్నించారు. యూరియా దొరకక కళ్లముందే పంట ఎండిపోవడంతో ఆక్రోశంలో మాట్లాడిన రైతుపై కక్షగట్టి అర్థరాత్రి నుంచి పోలీసులను అతని ఇంటిపైకి పంపించి రైతు లక్ష్మణ్‌ను అతని కుటుంబ సభ్యులను భయభ్రాంతులకు గురిచేస్తారా..? దేశానికే అన్నం పెట్టే రైతుపై ఈ రకంగా అక్రమంగా కేసు బనాయించడం దుర్మార్గమైన చర్యే కాదు.. సీఎం దిగజారుడుతనానికి కూడా నిదర్శనం. ఇందిరమ్మ రాజ్యంలో బస్తా యూరియాకు దిక్కులేక అల్లాడుతున్న అన్నదాతలకు కనీసం నిరసన తెలిపే హక్కు కూడా లేదా... రాజ్యాంగాన్ని పట్టుకుని ఫోజులు కొట్టే రాహుల్ గాంధీ సమాధానం చెప్పాలె అని కేటీఆర్ డిమాండ్ చేశారు. పదేళ్లపాటు ఎన్నడూ లేని యూరియా సంక్షోభాన్ని తన చేతకానితనంతో సృష్టించిన రేవంత్‌పై కోపాగ్నితో రగిలిపోతున్న లక్షలాది రైతులపై కేసులు పెట్టే దమ్ము ఈ సర్కారుకు ఉందా..? పల్లెపల్లెనా ఈ సర్కారుపై దుమ్మెత్తిపోస్తున్న రైతులందరిని అరెస్టు చేయడానికి ఈ పోలీసులు సరిపోరు. ఈ రాష్ట్రంలో ఉన్న జైళ్లు కూడా సరిపోవు. కడుపుకాలిన తెలంగాణ రైతులతో పెట్టుకుంటే ఏం జరుగుతుందో రేవంత్ రెడ్డి, తన పాత గురువును అడిగి తెలుసుకుంటే మంచిది. ఇకనైనా ఈ అక్రమ కేసులు బనాయించి అమాయక రైతు లక్ష్మణ్‌ను వేధించడం మానుకోకపోతే, అతనికి రక్షణ కవచంగా బీఆర్ఎస్ ఉంటది. రాష్ట్రంలోని అన్నదాతలను బీఆర్ఎస్ పార్టీ కంటికి రెప్పలా కాపాడుకుంటది అని కేటీఆర్ తేల్చిచెప్పారు. జై కిసాన్.. జై తెలంగాణ.. అని కేటీఆర్ నినదించారు.

# డొనాల్డ్ ట్రంప్ తీరుపై పుతిన్ ఫైర్

- **ఇంకా ఏ కాలంలో ఉన్నారంటూ విమర్శ**
- **ఇండియా, చైనాలపై భారీగా సుంకాలు విధించడం సరికాదని వ్యాఖ్య**
- **భాగస్వాములతో ప్రవర్తించే తీరు ఇది కాదంటూ మండిపాటు**
- **వలసవాద కాలం నాటి పద్ధతులు ఇప్పుడు పనిచేయవంటూ ఎద్దేవా**

**నేషనల్ బ్యూరో, ప్రజాస్వరం :**

ప్రపంచంలోకెల్లా అత్యధిక జనాభా, ఆర్థికంగా అత్యంత శక్తిమంతమైన ఇండియా, చైనా వంటి దేశాలతో డీల్ చేసేటపుడు జాగ్రత్తగా వ్యవహరించాలని అమెరికాకు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ హితవు పలికారు. భారత్, చైనాలను సుంకాలతో బెదిరించి దారికి తెచ్చుకోవాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రయత్నించడం సరికాదని అన్నారు. ట్రంప్ ఇంకా వలసవాద కాలంలోనే ఉన్నారని, అప్పటి పద్ధతులను అనుసరిస్తూ ప్రపంచ దేశాలపై ఆధిపత్యం చాటుకోవాలని చూస్తున్నారని విమర్శించారు. అప్పటి పద్ధతులు ఇప్పుడు పనిచేయవని ఆయన ఎద్దేవా చేశారు.వలసవాద కాలానికి, ఇప్పటికి ప్రపంచం మారిపోయిందని గుర్తించాలంటూ ట్రంప్ కు హితవు పలికారు. భారత్, చైనాలపై సుంకాలు విధించడం సరికాదన్నారు. భాగస్వామ్య దేశాలతో ఇలా ప్రవర్తించకూడదన్నారు. రెండు దేశాల మధ్య ఇలాంటి పరిస్థితి తలెత్తిన సందర్భాల్లో ఒక దేశాధినేత బలహీనంగా కనిపించారంటే ఆయన రాజకీయ జీవితం ముగిసిపోతుందని చెప్పారు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రతిస్పందిస్తారని పుతిన్ వివరించారు. భాగస్వామ్య దేశాలతో సామరస్యపూర్వకంగా చర్చలు జరిపి, పరిష్కారం కనుగొనాలే తప్ప పన్నులతో శిక్షిస్తానంటే కుదరదని పుతిన్ స్పష్టం చేశారు.

# నెగెటివ్ మైండ్‌సెట్‌తో అభివృద్ధి ఎలా సాధ్యం

**మొదటిపేజీ తరువాయి**



నెగెటివ్ మైండ్ సెట్ తో ఉంటే అభివృద్ధి ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. లండన్ పర్యటనలో భాగంగా మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమంలో హరీశ్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 'కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ అనేక అద్భుతాలు సాధించింది. ఒకప్పుడు బెంగాల్ ఆచరిస్తుంది దేశం అనుసరిస్తుంది అనే నానుడి ఉండేది. కానీ కేసీఆర్ పాలనతో 'తెలంగాణ ఆచరిస్తుంది దేశం అనుసరిస్తుంది' అనే కాడికి తెచ్చాం. గత 10 ఏండ్లలో తలసరి ఆదాయంలో తెలంగాణ రాష్ట్రం దేశంలో అగ్రగామిగా ఉంది. తలసరి విద్యుత్ వినియోగంలో కూడా దేశంలో తెలంగాణ అగ్రస్థానంలో నిలిచింది. జీఎస్‌డీపీ గ్రోత్‌లో తెలంగాణకు దరిదాపులో కూడా ఏ రాష్ట్రం లేదు. నల్లా ద్వారా ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీటిని కేసీఆర్ అందించారు. మ్యానిఫెస్టోలో పెట్టుకోకపోయినా ఇంటింటికీ తాగునీరు అందించిన గొప్ప నాయకుడు కేసీఆర్. అసెంబ్లీలో వచ్చే ఎన్నికల నాటికి ప్రతి ఇంటికి నల్ల ద్వార నీళ్లియ్యకపోతే ఓట్లు అడుగను అని చెప్పిన గొప్ప నాయకుడు. మిషన్ భగీరథ కార్యక్రమంతో ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీటిని అందించి చూపించారు. తెలంగాణ రాకముందు హైదరాబాద్‌లో పరిశ్రమలకు పవర్ హాలిడేస్ ఇచ్చేవారు. 4 గంటలకు కరెంటు కట్టు ఉండేది. గ్రామీణ ప్రాంతాల్లో 6 గంటల నుంచి 8 గంటల పవర్ కట్ ఉండేది. 60 ఏండ్లలో కాని పనిని కేసీఆర్ ఒక్క సంవత్సరంలో సాధించి 24 గంటల నాణ్యమైన కరెంటును అందించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు కేసీఆర్ ప్రతీ ఉదయం విద్యుత్‌పై సమీక్ష చేసి, పవర్ కొనుగోలు టైమ్స్‌ని చూసేవారు. తర్వాత మిషన్ భగీరథ ప్రోగ్రెస్ చూసేవారు. అంకితభావంతో పనిచేసేవారు. అందుకే తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందింది.

**తెలంగాణ దేశానికి ఆదర్శం..**

వాచ్‌మెన్ జాబ్ చేసినా పిల్లని ఇస్తారు. కానీ రైతు అని అంటే పిల్లని ఇచ్చే పరిస్థితి ఉండేది కాదు. వ్యవసాయం అంటే చిన్నచూపు అయింది. అలాంటి పరిస్థితుల నుంచి కేసీఆర్ రైతుబంధు అని ఒక కార్యక్రమం చేపట్టి.. ప్రతి ఏడాది రూ.10 వేలు ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చేవారు. వ్యవసాయానికి 24 గంటల నాణ్యమైన ఉచిత కరెంటు అందించారు. సాగునీటిని అందించాం. తద్వారా వ్యవసాయం లాభసాటిగా మారింది. 2014కి ముందు ఎక్కడ చూసినా ఎకరాకు రూ.2, రూ.3 లక్షలకు మించి ఉండేది కాదు. ఇప్పుడు తెలంగాణలో రూ.30 నుంచి 50 లక్షలకు తక్కువ లేదు. ఈ కార్యక్రమాన్ని కాపీ కొట్టిన కేంద్ర ప్రభుత్వం 'పీఎం కిసాన్' అని చేపట్టింది. విద్యుత్ వినియోగం అయినా, రోడ్ ట్రాన్స్‌పోర్ట్ అయినా, ఏ కార్యక్రమమైనా తెలంగాణ దేశానికి ఆదర్శం.

# బాగా పనిచేస్తే రెండోసారి సీఎం అవుతా

**మొదటిపేజీ తరువాయి**



ఆలోచన ఆనాటి పాలకులకు ఎందుకు రాలేదు. విద్యను లాభసాటి వ్యాపారంగా మార్చుకుని ఆధిపత్యం చెలాయించాలని ఆనాటి పాలకులు ప్రయత్నించారు. ప్రొఫెసర్లను నియమించకుండా యూనివర్సిటీలను నిర్వీర్యం చేశారు' అని రేవంత్ రెడ్డి విమర్శించారు.

**ప్రతీ ఏటా రూ.130 కోట్లు మంజూరు**

గత ప్రభుత్వ పాలనలో ఉస్మానియా, కాకతీయ యూనివర్సిటీలు తమ వైభవాన్ని కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. 'మీ ఆశీర్వాదంతో ప్రజా ప్రభుత్వం ఏర్పడింది. మీ సంఘాలు ఎప్పుడు వచ్చినా సమస్యలు విని పరిష్కరించే ప్రయత్నం చేశాం. ఎక్కడైనా కొంత ఆలస్యం కావచ్చు కానీ సమస్య పరిష్కరించకుండా ఉండలేదు. తెలంగాణ పునర్నిర్మాణంలో మీ సేవలు అవసరం. తెలంగాణలో 27 వేల ప్రభుత్వ పాఠశాలల్లో 24 లక్షల మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. ప్రైవేట్ స్కూల్స్ కంటే ప్రభుత్వ ఉపాధ్యాయులు ఎక్కువ విద్యావంతులు, సామాజిక బాధ్యత తెలిసినవారు. టీచర్లకు జీతాలు ఇచ్చి చేతులు దులుపుకుంటే సరిపోదు. మౌలిక వసతులు కల్పించాల్సిన అవసరం ఉంది. అందుకే అమ్మ ఆదర్శ పాఠశాలల పేరుతో స్వయం సహాయక సంఘాలకు నిర్వహణ బాధ్యత అప్పగించాం. ప్రతీ ఏటా 130 కోట్లు స్కూల్స్ నిర్వహణకు నిధులు మంజూరు చేస్తున్నాం' అని రేవంత్ రెడ్డి అన్నారు.

**'తలరాత మార్చేది విద్య ఒక్కటే'**

చదువు ఒక్కటే పేదల తల రాతను, రాష్ట్రం తల రాతను మారుస్తుందని సీఎం రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. 'టీచర్లు అంటే ఒక కుటుంబ పెద్దగా భావించండి. పాఠశాలల్లో మధ్యాహ్నం భోజన సమయంలో పిల్లలతో కలసి ఉపాధ్యాయులు భోజనం చేయండి. అప్పుడే తప్పులు జరగకుండా ఉంటాయి. గతంలో ప్రతీ ఏటా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గేది. కానీ మన ప్రభుత్వం వచ్చాక ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య 3లక్షలు పెరిగింది. ఇందులో ఉపాధ్యాయుల కృషి ఎంతో ఉంది. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల కృషిని నేను అభినందిస్తున్నా. ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్కూల్స్ కు ధీటుగా తీర్చిదిద్దుదామని ప్రతిజ్ఞ చేద్దాం. విద్య ఒక్కటే మన తలరాతలు మారుస్తుంది. ప్రపంచ దేశాలతో పోటీ పడేలా మన విద్యార్థులను తీర్చిదిద్దుదాం. తెలంగాణకు ఒక నూతన ఎడ్యుకేషన్ పాలసీ అవసరం. పేద పిల్లల జీవితాలను మార్చేలా ఆ పాలసీ ఉండాలి. అందుకే ఎడ్యుకేషన్ పాలసీని రూపొందించేందుకు ఒక కమిటీని నియమించాం' అని రేవంత్ రెడ్డి అన్నారు.

**'ఆ బాధ్యత టీచర్లపై ఉంది'**

'పునాది బలంగా ఉన్నప్పుడే ఎన్ని అంతస్తులైనా కట్టొచ్చు. విద్య విషయంలోనూ పునాది బలంగా ఉండేలా చూడాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉంది. పాఠశాల విద్యనే కాదు నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని విద్యార్థులకు సూచిస్తున్నా. వరల్డ్ బెస్ట్ మోడల్ గా యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ ను నిర్మిస్తున్నాం. నిరుద్యోగ యువతకు నైపుణ్యాన్ని అందించేందుకు స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేశాం. 65 ఐటీఐలను టాటా కంపెనీతో కలిసి జాయింట్ వెంచర్ గా ఏటీసీలుగా అప్ గ్రేడ్ చేశాం. దేశ ప్రతిష్టను పెంచేలా తెలంగాణలో యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ అకాడమీని ఏర్పాటు చేస్తున్నాం. మట్టిలో మాణిక్యాలను వెలికి తీయండి. గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలపై ఆసక్తి ఉన్న వారికి గుర్తించి ప్రోత్సహించండి. చదువుతోనే కాదు.. క్రీడల్లో రాణించినా మంచి భవిష్యత్ ఉంటుందని అవగాహన కల్పించండి. విద్యార్థులు డ్రగ్స్, గంజాయి లాంటి తప్పుదారిలో పడకుండా చూడాల్సిన బాధ్యత మీపై ఉంది. తెలంగాణలో డ్రగ్స్, గంజాయిపై ఉక్కుపాదం మోపేందుకు ఈగల్ ఫోర్స్ ను తీసుకొచ్చాం. విద్యార్థుల భవిష్యత్తే తెలంగాణ భవిష్యత్తు. ఆ భవిష్యత్తును మీ చేతుల్లో పెడుతున్నా. మీరు, నేను కలిసి తెలంగాణను పునర్నిర్మించుకుందాం. ఇందుకు అందరూ కలిసిరావాలని విజ్ఞప్తి చేస్తున్నా' అని రేవంత్ రెడ్డి అన్నారు.

# అమెరికన్లను వణికించే ఫొటో ఇది

- **మోదీ, పుతిన్, జిన్ పింగ్ ల ఫొటోపై అమెరికా కామెంటేటర్ వ్యాఖ్య**
- **నూతన ప్రపంచ వ్యవస్థకు సంకేతమని వెల్లడి**
- **ట్రంప్ సుంకాల నేపథ్యంలో చైనాకు దగ్గరవుతున్న భారత్**
- **అమెరికాకు సవాలుగా పుతిన్, జిన్ పింగ్**

**నేషనల్ బ్యూరో, ప్రజాస్వరం :**

చైనాలో ఇటీవల జరిగిన షాంఘై కో ఆపరేషన్ సదస్సుకు సంబంధించిన ఓ ఫొటో ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఈ ఫొటో ప్రతీ అమెరికన్ వెన్నులో వణుకుపుట్టించేలా ఉందని అమెరికా రాజకీయ విశ్లేషకుడు వాన్ జోన్స్ పేర్కొన్నారు. ప్రపంచంపై ఆసియా ఆధిపత్యం చెలాయించనుందని చెప్పేందుకు ఇది సంకేతంలా కనిపిస్తోందన్నారు. షాంఘై సదస్సులో భారత ప్రధాని నరేంద్ర మోదీ, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, చైనా ప్రెసిడెంట్ జిన్ పింగ్ నవ్వుతూ మాట్లాడుకోవడం మీడియా కెమెరాలు బంధించాయి. ఈ ముగ్గురు నేతలూ నవ్వుతూ చేతిలో చేయి వేసుకుని మాట్లాడుకోవడం అమెరికన్లను వణికించేలా ఉందని వాన్ జోన్స్ వ్యాఖ్యానించారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సుంకాల బాధిత దేశాధినేతలు ఒకే వేదికపై నవ్వులు పంచుకుని, పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకుంటున్న ఫొటోలు పశ్చిమ మీడియా దృష్టిని ఆకర్షించాయి. దీనిపై వాన్ జోన్స్ సీఎన్ఎన్ వార్తా సంస్థతో మాట్లాడుతూ.. "ఈ రోజును చారిత్రాత్మకంగా, అతిపెద్ద మలుపుగా గుర్తుంచుకుంటాం.. ఎందుకంటే, అమెరికా సుంకాల బాధిత దేశాల్లో మూడు కీలక దేశాల అధినేతలు నవ్వుతూ మాట్లాడుకోవడం వారి మధ్య మైత్రి బలపడుతోందనేందుకు సంకేతం. ఇది అమెరికాకు మంచిది కాదు. ఈ సమావేశం 'నూతన ప్రపంచ వ్యవస్థ' కు సంకేతం. ఒకప్పుడు ఇలా అమెరికా, చైనా, రష్యా మాత్రమే ఉండేవి. ఇప్పుడు మనం అందులో లేము.. అందరూ మనకు వ్యతిరేకంగా ఉన్నారు" అని ఆయన అన్నారు. పాశ్చాత్య మీడియాలో ఈ ఫొటో సంచలనంగా మారింది. అమెరికా వ్యతిరేక వర్గంగా ముద్రపడిన నాలుగు దేశాలు ఇరాన్, ఉత్తర కొరియా, చైనా, రష్యాల మొదటి సమావేశంగా విశ్లేషకులు అభిప్రాయపడినట్టు వాషింగ్టన్ పోస్ట్ పేర్కొంది. 'ఈ ఫొటో జిన్‌పింగ్, పుతిన్ మధ్య ఉన్న స్నేహం అమెరికాను సవాలు చేసేలా ఉంది. సుంకాలతో ట్రంప్ భారత్ ను దూరం చేసుకోగా.. భారత దేశం చైనాకు దగ్గరవుతోంది' అని న్యూయార్క్ టైమ్స్ వ్యాఖ్యానించింది.

# ఎమ్మెల్యేలు కోరుకుంటే.. మళ్లీ రేవంత్‌రెడ్డే సీఎం

- **మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను కలుపుకొని వెళుతున్నామన్న టీపీసీసీ చీఫ్**
- **సీబీఐలో కొంత లొసుగులు ఉన్న మాట వాస్తవమేనని వ్యాఖ్య**

**జనంతోడు, హైదరాబాద్ :**

ముఖ్యమంత్రి పదవిపై పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి, నా కాంబినేషన్ సక్సెస్ ఫుల్ గా నడుస్తోందని రేవంత్ రెడ్డి నేతృత్వంలోనే రాబోయే ఎన్నికలకు వెళ్తామన్నారు. ఎమ్మెల్యేలు కోరుకుంటే రేవంత్ రెడ్డే మళ్లీ సీఎం అవుతారని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇవాళ హైదరాబాద్ లో మీడియాతో చిట్ చాట్ నిర్వహించిన ఆయన.. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను కలుపుకుని ముందుకు వెళ్తున్నామన్నారు. పార్టీ క్రమశిక్షణ విషయంలో ఎక్కడా రాజీపడటం లేదని రాజగోపాల్ రెడ్డి వ్యవహారాన్ని అధిష్టానం చూస్తోందన్నారు. రాజగోపాల్ రెడ్డితో హైకమాండ్ మాట్లాడుతోందని చెప్పారు.

**10 రోజుల్లో అన్ని కమిటీలు:**

రిజర్వేషన్ అంశం తేలాకే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్తామని, రిజర్వేషన్లపై అసెంబ్లీ తీర్మానం ఆమోదించాలని గవర్నర్ ను కోరామన్నారు. మా విజ్ఞప్తికి గవర్నర్ సానుకూలంగా స్పందించారని చెప్పారు. త్వరలో గ్రామ, మండల, జిల్లా కమిటీలు ప్రకటించబోతున్నామని 10 రోజుల్లో అన్ని కమిటీలు పూర్తి చేస్తామన్నారు. కమిటీలు లేకపోయినా పార్టీని బలోపేతం చేశామన్న ఆయన పారదర్శకంగా డీసీసీ అధ్యక్షుల ఎంపిక ఉండబోతున్నదన్నారు. మీనాక్షి నటరాజన్ పాదయాత్ర సక్సెస్ అయిందని, జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుస్తుందనే నమ్మకంతో ఆశావహులు పెరిగారు. కామారెడ్డిలో బహిరంగ సభ ఏర్పాటుకు సీఎం ఆదేశాలతో సన్నాహాలు చేస్తున్నట్లు చెప్పారు.

**ఒక ఫ్లైట్ లో వెళ్తే ములాఖత్ అయినట్టా?:**

సీఎం, హరీశ్ రావు ఒకే విమానంలో వెళ్తే కాళ్లు మొక్కినట్టా? నేను, కవిత ఒకే విమానంలో చాలాసార్లు ప్రయాణించాం. అంత మాత్రాన ములాఖత్ అయినట్టా అని మహేశ్ కుమార్ గౌడ్ ప్రశ్నించారు. కేసీఆర్ కుటుంబ సభ్యులను పార్టీలో చేర్చుకోమని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటే కక్ష పూరితం అంటారని అందువల్లే కాళేశ్వరం కేసును సీబీఐకి అప్పగించామన్నారు. బీజేపీ వాళ్లు సీబీఐ ఎంక్వైరీ అడిగారు కదా, నిజాయితీగా దర్యాప్తు చేయించాలన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటే అని మా అనుమానం అన్నారు. పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నాం. ఇందిరమ్మ ఇండ్లలో కార్యకర్తలు జోక్యం చేసుకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. యూరియా విషయంలో కేంద్రం వైఫల్యంతోనే రైతులకు ఇబ్బంది ఏర్పడిందన్నారు.

# ఫాంహౌస్‌లో కేసీఆర్ హోమం

**మొదటిపేజీ తరువాయి**

నిర్వహించారు. తాజాగా మరో హోమం నిర్వహించేందుకు ఆయన సిద్ధమయ్యారు. ఎర్రవల్లిలోని తన వ్యవసాయ క్షేత్రంలో గణపతి హోమం నిర్వహించబోతున్నారు. దీనికి సంబంధించి అన్నిఏర్పాట్లు పూర్తయ్యాయి. మధ్యాహ్నం 12 గంటలకు హోమం ప్రారంభమవుతుంది. తన భార్య శోభతో కలిసి కేసీఆర్ హోమంలో పాల్గొననున్నారు. విఘ్నాలు తొలగాలని ప్రార్థిస్తూ కేసీఆర్ హోమం నిర్వహించనున్నారు. మరోవైపు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గత ఐదు రోజులుగా ఎర్రవల్లి ఫామ్ హౌస్ లోనే ఉన్నారు. హోమానికి కొద్ది మంది నేతలను మాత్రమే ఆహ్వానించారు.

# వినాయక నిమజ్జనానికి 10 లక్షల మంది

**మొదటిపేజీ తరువాయి**

అమ్మేదుల్ పేట్ లాంటి ప్రాంతాల్లో కూడా ప్రణాళిక బద్ధంగా ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.

**రెండు షిఫ్ట్‌ల్లో బందోబస్తు డ్యూటీ..**

3200 మంది ట్రాఫిక్ సిబ్బంది రెండు షిఫ్ట్‌ల్లో గణేష్ బందోబస్తు విధుల్లో ఉంటారని చెప్పారు. వినాయక నిమజ్జనంకు పది వేల పైగా టస్కర్ వాహనాలు వచ్చే అవకాశం ఉందని ఆయన చెప్పారు. సుమారుగా పది లక్షల మంది భక్తులు నిమజ్జనంలో పాల్గొనే అవకాశం ఉంది అంచనా వేస్తున్నట్లు పేర్కొన్నారు. ఉదయం ఆరు గంటలకు బడా గణేష్ శోభాయాత్ర స్టార్ట్ అవుతుందని, నాలుగో నెంబర్ క్రేన్ వద్ద 12 గంటలకు కంత నిమజ్జనం పూర్తిఅయ్యే అవకాశం ఉందని చెప్పారు. బడా గణేష్‌నిమజ్జనం చూడటానికి వచ్చేవారు వ్యక్తిగత వాహనాలు కాకుండా ప్రజా రవాణా వినియోగించాలి అని సూచించారు. నిమజ్జనానికి వచ్చే వాహనాల కోసం ఎన్టీఆర్ స్టేడియం, కట్టమైసమ్మ దేవాలయం, పబ్లిక్ గార్డెన్స్, బుద్ధభవన్ వెనుక, ఆదర్శనగర్, బీఆర్కే భవన్, ఖైరతాబాద్ ఎంఎంటీఎస్ స్టేషన్ వద్ద పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

**ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయి..**

వినాయక విగ్రహాలు వచ్చే రూట్లో ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయి ప్రజలు గమనించాలని సూచించారు. బాలాపూర్ నుంచి వచ్చే ప్రధాన శోభాయాత్ర చార్మినార్, అబిడ్స్, లిబర్టీ, ట్యాంక్ బండ్ మీదుగా నెక్లెస్ రోడ్ వైపు వెళ్తుందని చెప్పారు. ఆయా రూట్లో జనరల్ ట్రాఫిక్ అనుమతి ఉండదని పేర్కొన్నారు. సికింద్రాబాద్ నుంచి వచ్చే విగ్రహాలు ప్యాట్నీ, పారడైజ్, రాణిగంజ్, కర్బలామైదాన్ నుంచి ట్యాంక్బండ్‌కు చేరుకుంటాయని, టోలిచౌకీ, మెహిదీపట్నం నుంచి వచ్చేవి ఖైరతాబాద్ మీదుగా నెక్లెస్ రోడ్ చేరుకుంటాయని చెప్పారు. టప్పచబుత్ర, ఆసిఫ్ నగర్ నుంచి వచ్చే విగ్రహాలకు ఎంజే మార్కెట్లోకి మాత్రమే అనుమతి ఉంటుందని స్పష్టం చేశారు. ప్రధాన నిమజ్జన రూట్లలో సాధారణ వాహనాల రాకపోకలను పూర్తిగా నిలిపి వేస్తున్నట్లు పేర్కొన్నారు. సౌత్ ఈస్ట్ జోన్ కేశవగిరి, చాంద్రాయణగుట్ట, మూసారాంబాగ్, చంచల్గూడ ప్రాంతాల నుంచి వచ్చే వాహనాలకు మళ్లింపులు ఉంటాయని చెప్పారు. అలియాబాద్, మదీనా, నయాపూల్, ఎంజే మార్కెట్, దరుశిఫా ప్రాంతాలలో ట్రాఫిక్‌ను మళ్లింపులు ఉంటాయని తెలిపారు. శివాజీ బ్రిడ్జ్, పుత్లీబౌలి, హిమాయత్నగర్, వైఎంసీఏ, లిబర్టీ, అబిడ్స్, ఖైరతాబాద్, ట్యాంక్‌బాండ్, బుద్ధభవన్ జంక్షన్లలో వాహనాలను అనుమతించరని చెప్పారు.

**ప్రత్యామ్నాయ మార్గాలు ఎంచుకోవాలి..**

ట్రాఫిక్ ఆంక్షలు దృష్టా వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాలు ఎంచుకోవాలని సూచించారు. విమానాశ్రయానికి వెళ్లేవారు పీవీ ఎన్‌ఆర్ ఎక్స్ప్రెస్వే లేదా ఔటర్ రింగ్ రోడ్ మాత్రమే ఉపయోగించాలి అన్నారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కు వెళ్లేవారు బేగంపేట, పారడైజ్ మార్గాన్ని ఎంచుకోవాలని చెప్పారు. చిన్న విగ్రహాలు తీసుకుని వచ్చే వారు వారికీ కేటాయించిన బేబీ ఫాండ్‌లలో నిమజ్జనం చేయాలని కోరారు. నిమజ్జనం కోసం వాహనాలు కదిలే తీరును రెండు డ్రోన్లు,14 ప్రాంతాల్లో హై రేంజ్ కెమెరాలు ద్వారా పర్యవేక్షిస్తామని చెప్పారు. కమాండ్ కంట్రోల్ ద్వారా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండటమే కాకుండా క్షేత్ర స్థాయి సిబ్బందికి సూచనలు ఇస్తామని చెప్పారు. గత నాలుగు రోజుల నుంచి ప్రైవేట్ బస్సులను సిటీలోకి అనుమతించడం లేదని చెప్పారు. ఆర్టీసీ బస్సులకు కూడా ట్రాఫిక్ ఆంక్షలు వర్తిస్తాయని స్పష్టం చేశారు. గూగుల్ మ్యాప్స్ ద్వారా రియల్ టైమ్ ట్రాఫిక్ అప్డేట్స్ జనాలకు అందిస్తామని చెప్పారు. భక్తులు, ఉత్సవ కమిటీ సభ్యులు ట్రాఫిక్ పోలీసులతో సహకరించాలని సూచించారు. ప్రత్యేకంగా హెల్ప్ లైన్ నంబర్లను కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నిమజ్జనం పూర్తయిన తర్వాత లారీలు నగరంలోకి రాకుండా ఔటర్ రింగ్ రోడ్ మీదుగా మాత్రమే అనుమతిస్తారని చెప్పారు.



## బీజేపీ చీఫ్‌ను కలిసిన రామ్మోహన్ గౌడ్

**తూప్రాన్, (ప్రజాస్వరం) :**
బిజెపి రాష్ట్ర చీఫ్ ఎన్. రాంచందర్ రావు ను మెదక్ పార్లమెంట్ బిజెపి కన్వీనర్ వరుగంటి రామ్ మోహన్ గౌడ్ పూర్వకంగా కలిశారు. నగరంలోని ఆయన కార్యాలయంలో శుక్రవారం కలిసి రానున్న స్థానిక సంస్థల ఎన్నికలపై చర్చించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ అభ్యర్థుల గెలుపుకు నిరంతరం కృషి చేయాలని సూచించినట్లు తెలిపారు. అత్యధిక స్థానాలు కైవసం చేసుకోవడంతో పాటు భారీ మెజారిటీ వచ్చేవిదంగా చర్యలు తీసుకోవాలన్నారు.పార్టీ మరింత బలోపేతం కావాలని అందుకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారని తెలిపారు.



## వేలంలో గణేష్ లడ్డూ రూ.96 వేలు

**మేడ్చల్/ గుండ్లపోచంపల్లి (ప్రజాస్వరం) :**
గుండ్ల పోచంపల్లి మున్సిపల్ పరిధిలోని కె.వి.రెడ్డి నగర్ కాలనీలో నెలకొల్పిన బొజ్జ గణపయ్యను ఈరోజు నిమర్జం చేయడం జరిగింది, అందులో భాగంగా గణేష్ లడ్డూను వేలం పాటలో 96 వేలకు గుండ్ల పోచంపల్లి మున్సిపల్ కి చెందిన దానమ్మ గారి లక్ష్మీనారాయణ రెడ్డి వేలం పాటలో దక్కించుకున్నారు.



## జీఎస్టీ స్లాబ్ తగ్గింపు సంతోషదాయకం

**మెదక్, సెప్టెంబర్ 05 (ప్రజా స్వరం) :**
కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ స్లాబ్ ను తగ్గించినందుకు మెదక్ జిల్లా బీజేపీ జిల్లా కార్యాలయంలో శుక్రవారం జిల్లా అధ్యక్షుడు వల్దాస్ మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ చిత్రపటానికి బీజేపీ నాయకులు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు వల్దాస్ మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ దేశంలో ఉన్న రైతులకు, పేద, మధ్యతరగతి ప్రజలను దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ స్లాబ్ ను తగ్గించడం సంతోషకరమని అన్నారు. ప్రపంచంలోనే భారతదేశాన్ని అతి పెద్ద ఆర్థిక శక్తిగా నిలిపేందుకు నరేంద్ర మోడీ కృషి చేస్తున్నారని అన్నారు. ఈ జీఎస్టీ స్లాబ్ తగ్గింపు పట్ల అనేక రకాలుగా రైతు, పేద, మధ్యతరగతి ప్రజలు లబ్ధి పొందనున్నారని అన్నారు. జీఎస్టీ స్లాబ్ తగ్గించినందుకు మెదక్ జిల్లా పక్షాన ప్రధాని నరేంద్ర మోడీ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్, ఈర్ల రంజిత్ రెడ్డి, జనగాం ప్రబారి నందా రెడ్డి, ఉపాధ్యక్షులు శంకర్ గౌడ్, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్, జిల్లా కార్యదర్శి కల్కి నాగరాజు, జిల్లా నాయకులు మల్లారెడ్డి, గిరిజన మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి రాములు నాయక్, పట్టణ ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సంక్షేమానికి యూనియన్ కృషి




**శామీర్‌పేట, సెప్టెంబర్ 5 (ప్రజాస్వరం) :**
జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి యూనియన్ ఎల్లప్పుడూ పోరాటం చేస్తుందని టీయూడబ్ల్యూజే మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా అధ్యక్షులు జి.బాల్ రాజ్, ప్రధాన కార్యదర్శి జి.వెంకట్ రాంరెడ్డిలు అన్నారు. ఘట్ కేసర్ ప్రెస్ క్లబ్ లో శుక్రవారం జరిగిన టీయూడబ్ల్యూజే సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు. సందర్భంగా ప్రెస్ క్లబ్ సభ్యులు 16 మంది పూర్తి చేసిన సభ్యత్వ నమోదు ఫారంలను వారు స్వీకరించారు. యూనియన్ లో సభ్యత్వ నమోదు చేసుకున్న సభ్యులకు ఐడి కార్డు, జిల్లా డైరీ, భావ స్వేచ్ఛ మాసపత్రిక అందజేయడం జరుగుతుందని తెలిపారు. అర్హులైన పాత్రికేయులకు అక్రిడియేషన్ కార్డు, అవకాశం ఉన్న చోట్ల డబుల్ బెడ్ రూం ఇండ్లు మంజూరు చేయాలని ప్రభుత్వానికి కోరనున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సంయుక్త కార్యదర్శి వి.గోవింద్ రాజ్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కె.నర్సింహ్మా, మాజీ అధ్యక్షులు ఎల్.భూపాల్, మాజీ ప్రధాన కార్యదర్శి కె.రమేశ్, ఉపాధ్యక్షులు ఎన్.శ్రీనివాస్, కోశాధికారి ఎల్.రాజు, సంయుక్త కార్యదర్శి ఎస్.నర్సింగ్ రావు, మాజీ సలహాదారు కె.యాదగిరి పాల్గొన్నారు

# జవహర్ నగర్ వినాయక మండపాలలో ఎమ్మెల్యే మల్లారెడ్డి ప్రత్యేక పూజలు



**జవహర్ నగర్, సెప్టెంబర్ 4,( ప్రజాస్వరం ):**
విగ్నేశ్వరుని ఆశీర్వాదంతో తలపెట్టిన ప్రతి పని విజయవంతం అవుతుందని మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. శుక్రవారం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బృందావన్ కాలనీలో మాజీ మేయర్ మేకల కావ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ మండపంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం పలు డివిజన్లో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను ఆయన సందర్శించి స్వామివారికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తొమ్మిది రోజులపాటు భక్తిశ్రద్ధలతో ఏ విధంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు నిమర్జనం రోజు కూడా అంతే సంతోషంగా, భక్తితో కార్యక్రమాన్ని పూర్తి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ మేకల కావ్య, మాజీ కార్పొరేటర్ జుట్టు శ్రీవాణి శ్రీనివాస్ రెడ్డి, టిఆర్ఎస్ అధ్యక్షుడు కొండల్ ముదిరాజ్, నాయకులు మేకల అయ్యప్ప, భార్గవ్ రామ్ బండకింది ప్రసాద్ గౌడ్, సుధాకర్ చారి, రెడ్డి శెట్టి మహేష్,బండి నవీన్ గౌడ్, శోభా రెడ్డి, పాము భాస్కర్, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.



## గ్రామపాలన అధికారులకు నియామక పత్రాలు






**వికారాబాద్, సెప్టెంబర్ 5(ప్రజా స్వరం):**
గ్రామా పాలన అధికారులకు నియామక పత్రాలు రాష్ట్ర ముఖ్య మంత్రి గారి చేతుల మీదుగా అందుకోనున్నారని, వికారాబాద్ జిల్లా నుండి మూడు బస్సులను జెండా ఊపి ప్రారంభించిన జిల్లా అధనపు కలెక్టర్ లింగ్యా నాయక్ .. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్ర వారం హిటేక్స్ , మాదాపూర్ నందు గ్రామా పాలన అధికారుల పోస్టులకు ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేస్తున్న నేపథ్యంలో వికారాబాద్ జిల్లా నుండి మూడు బస్సులలో మొత్తం 139 మంది అభ్యర్థులు మరియు నోడల్ ఆఫీసర్ లు పోలీస్ సిబ్బంది తో కలిసి బయలుదేరారని అయన తెలిపారు. ఈ కార్యక్రమము లో జిల్లా అదనపు కలెక్టర్ సుదీర్, డి ఆర్ ఓ మంగీ లాల్, ఏ ఓ పర్వీన బేగం, కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.



## మదర్ తెరిసా కాలనీ వినాయకుడి లడ్డూ వేలం

### 57,116 రూపాయలకు దక్కించుకున్న బూడిద వెంకటేష్

**జవహర్ నగర్, సెప్టెంబర్ 5, ( ప్రజాస్వరం ):**
జవహర్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్, 28 వ డివిజన్ మదర్ థెరిస్సా కాలనీలో ఏర్పాటుచేసిన గణేష్ మండపం లోని స్వామివారి లడ్డును వేలంపాట నిర్వహించారు. ఈ వేలం పాటలో బూడిద వెంకటేశ ఫ్యామిలీ 57,116 రూపాయలకు స్వామి వారి లడ్డూను దక్కించుకున్నారు ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ.... నిర్వహించిన 9 రోజులు భక్తి శ్రద్ధ లతో నిత్య పూజాలందున్న గణపతి వద్ద మూడవ సారి గణనాధుని లడ్డు దక్కడం ఆనందంగా ఉందన్నారు. స్వామివారి ఈ కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆయన అన్నారు.



## 1,45,000కు లడ్డూ సొంతం చేసుకున్న భూమిరెడ్డి చిన్న బాల్‌రెడ్డి

**శామీర్‌పేట, సెప్టెంబర్ 5 (ప్రజాస్వరం ):**
ఆలియాబాద్ మున్సిపల్ పరిధిలోని మురహరి పల్లి గ్రామంలో రవి యువజన సంఘం వారు విగ్నేశ్వరుడిని ఏర్పాటు చేసి ఘనంగా ప్రత్యేక పూజలు నిరవించారు. అనంతరం గురువారం సాయంత్రం వినాయకుడి నిమర్జనం కార్యక్రమం విజయవంతంగా చేశారు. ఈ కార్యక్రమంలో స్వామి వారి లడ్డు ప్రసాదం భూమిరెడ్డి చిన్నబాల రెడ్డి 145000 ఒక్క లక్ష నలపైవేల రూపాయలకు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు విగ్నేశ్వరుడి అశీసులు గ్రామ ప్రజలపై ఉండాలని అయినా అన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, గ్రామ భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా వినాయక శోభాయాత్ర

**శామీర్‌పేట, సెప్టెంబర్ 5 (ప్రజాస్వరం) :**
తూంకుంట మున్సిపాలిటీ పరిధిలోని దేవరయాంజాల్ లోని ప్రైమరీ స్కూల్ వద్ద ఇగ్ నైట్ వింగ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడికి తొమ్మిది రోజుల పాటు భక్తి,శ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. గురువారం నిర్వహించిన లడ్డూ వేలం పాటలో కట్ట బల్వంత్ రెడ్డి రూ.1,20,000కి లడ్డూను దక్కించుకున్నారు. ప్రతి సంవత్సరం రాత్రి నిర్వహించే కార్యక్రమం ఈ సంవత్సరం ఉదయం నుండే గ్రామ ప్రధాన వీధులపై శోభాయాత్ర నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో పలు సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. చివరిగా భక్తిశ్రద్ధలతో వినాయకుని నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ, అల్వాల్ సొసైటీ డైరెక్టర్ నాలుక యాదగిరి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పీసరి మహిపాల్ రెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా రిజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్, తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు భీమిడి జైపాల్ రెడ్డి, దేవరయాంజాల్ మాజీ సర్పంచ్ గోల్డ్ శ్రీనివాస్ ముదిరాజ్, తూంకుంట మున్సిపల్ బీజేపీ అధ్యక్షులు పట్నం నర్సింహా రెడ్డి, రామాలయం ధర్మకర్తలు భీమిడి సంజీవ్ రెడ్డి, మాజీ ధర్మకర్త పట్నం నర్సింహా రెడ్డి, నాయకులు, స్థానికులు పీసరి కృష్ణారెడ్డి, శ్రీనివాస్ యాదవ్, భీమిడి మహిపాల్ రెడ్డి, కట్ట శశిధర్ రెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు,ఇగ్ నైట్ వింగ్స్ యూత్ అసోసియేషన్ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## 'సెయింట్ మేరీస్'లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

**శామీర్‌పేట, సెప్టెంబర్ 5(ప్రజాస్వరం) :**
తుర్కపల్లిలోని సెయింట్ మేరీస్ సెంట్రల్ పాఠశాలలో శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుల సేవలను స్మరించుకుని డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని ఆయన విలువలను గుర్తుచేసుకున్నారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా తిరుపతి రెడ్డి, పాఠశాల కరస్పాండెంట్ పరప్రసాద్ రెడ్డి ఉపాధ్యాయుల సమర్పణ, త్యాగం, భవిష్యత్ తరాల రూపకల్పనలో వారి పాత్రపై ప్రేరణాత్మక సందేశం అందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులకు పాటలు పాడి, ప్రసంగాలు చేసి, సాంస్కృతిక కార్యక్రమాలతో వారిని గౌరవించారు. పాఠశాల ఇంచార్జ్ గ్రేస్ రెడ్డి, గౌసియా ఉపాధ్యాయుల ప్రాధాన్యతను గుర్తు చేస్తూ, వారిని కృతజ్ఞతలతో సత్కరించారు. ఉపాధ్యాయులందరికీ విద్యార్థులు శుభాకాంక్షలు తెలియజేసి, పాఠశాల తరపున స్మారక బహుమతులు అందజేయడం జరిగింది.



# గురువులు మనిషికి జీవితాన్ని ఇస్తారు

## రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్





**వికారాబాద్, సెప్టెంబర్ 5(ప్రజా స్వరం) :**
తల్లిదండ్రులు జన్మనిస్తే గురువులు జీవితాన్ని ఇస్తారని, తెలంగాణా రాష్ట్ర శాసన సభా పతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. శుక్రవారము జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా కల్లెక్ట్రేట్ కార్యాలయ సమావేశము హాలు నందు ఏర్పాటు చేసిన ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిస్న సమావేషానికి ముఖ్య అతిదిగా పాల్గొన్నారు. జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులు అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ ఉపాధ్యాయుడుగా జీవితాన్ని ప్రారంభించి దేశ అత్యున్నత స్థానమైన రాష్ట్రపతి పదవిని అలంకరించిన దివంగత సర్వేపల్లి రాధాకృష్ణన్ గారికి నివాళులు అర్పించారు.రాధాకృష్ణన్ గారు ఆంధ్రా, బెనారస్ విశ్వవిద్యాలయాలకు వైస్ చాన్సలర్ గా కూడా పని చేశారు.సర్వేపల్లి రాధాకృష్ణన్ గారిని గౌరవించి వారి జన్మధినాన్ని జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటున్నాం. మాతృదేవోభవ, పితృదేవోభవ, ఆచార్యదేవోభవ , తల్లిదండ్రుల తరువాత స్థానం గురువులదే నని, అందరికీ మార్గదర్శకులు గురువులు అన్నారు.ఏ దేశ భవిష్యత్తు అయినా తరగతి గదిలోనే ఉంటుందన్నారు. ఒక ఇంజనీర్ ప్రాజెక్టులు నిర్మిస్తాడు, సైంటిస్ట్ రాకెట్లు తయారు చేస్తాడు, డాక్టర్ వైద్యం చేస్తాడు. కానీ వీరందరినీ తయారు చేసేది ఉపాధ్యాయులే అన్నారు .సమాజానికి ఉపయోగపడే విదంగా విద్యార్థులను తయారు చేసేది ఉపాధ్యాయులని , గురువుకు సమాజంలో అత్యుత్తమ స్థానం కలిగింది. సమాజ నిర్మాతలు, మార్గదర్శకులు ఉపాధ్యాయులు. విద్యార్థి జీవితాన్ని మలుపు తిప్పేది ఉపాధ్యాయులే. నేను, జిల్లా కలెక్టర్, యస్ పి ఉన్నతాధికారులు అందరమూ కూడా ఒకనాడు విద్యార్థులమే. మాకు చిన్నప్పుడు విద్య నేర్పిన గురువులు వలనే జ్ఞానం, విలువలు అబ్బినవి.మెరుగైన సమాజం ఉండాలంటే నాణ్యమైన విద్య ఉండాలి.విద్య వచ్చిన వారికి సమాజంలో మంచి గౌరవం ఉంటుంది.ధనం ఉన్న వారికంటే విద్యావేత్తలకే ఎక్కువ గౌరవం ఉంటుంది. అలాంటి విద్యావేత్తలను తయారు చేసేది గురువులు. రాష్ట్రంలో అన్ని రకాల ప్రభుత్వ పాఠశాలలు కలిపి 26,000 ఉన్నాయి, ఇందులో సుమారు ఇరవై లక్షల మందికి పైగా విద్యార్థులు చదువుకుంటున్నారు. ప్రభుత్వ పాఠశాలలో అత్యుత్తమ ఫలితాలు రావడానికి ఉపాధ్యాయులు పగలు, రాత్రి కష్టపడుతున్నారు, భవిష్యత్తు తరాలు బాగుండాలనే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో విద్యా వ్యవస్థకు అధికంగా ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. ఈ ఏడాది బడ్జెట్లో 23 వేల 108 కోట్ల రూపాయలు కెటాయించారు.ఆధునిక పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా యువతకు శిక్షణ ఇవ్వడానికి టాటా టెక్నాలజీస్ లిమిటెడ్ వారి సహకారంతో రాష్ట్రంలోని ఐ టీ ఐ లను అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లు గా అభివృద్ధి చేశారు. అందులో మన వికారాబాద్, మర్పల్లి ITI లు కూడా ఉన్నాయి.పదేళ్ళ తరువాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లోని ప్రజా ప్రభుత్వం డైట్ చార్జీలను 40 శాతం, కాస్మోటిక్ చార్జీలను 200 శాతం పెంచి,ఇప్పటికే రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నారు. అన్ని వర్గాల పిల్లలు కలిసి మెలసి చదువుకోవడానికి అంతర్జాతీయ ప్రమాణాలతో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 200 కోట్ల రూపాయలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ను ఏర్పాటు చేస్తున్నారు.ప్రజా ప్రభుత్వం వచ్చాకనే మొదటిసారి డీఎస్సీ నిర్వహించి ఉపాధ్యాయ నియామకాలు చేపట్టిందన్నారు. గతంలో యూనివర్సిటీలకు విసీ లు లేక ఇబ్బందులు ఎదురయ్యాయి. ప్రజా ప్రభుత్వం వచ్చాక అన్ని యూనివర్సిటీలకు వీసీలను నియమించింది.విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం దేశంలోనే మొట్టమొదటిసారి విద్యా కమిషన్ నియమించింది.ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు యువత కోసం స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేసారు.ఈవిధంగా తెలంగాణ రాష్ట్రంలో విద్యా రంగం అభివృద్ధికి, పేద విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి నాయకత్వం లోని రాష్ట్ర ప్రభుత్వం ప్రాముఖ్యత ఇస్తుంది.మౌళిక సదుపాయాలు కల్పించడం ప్రజా ప్రతినిధులుగా మా బాధ్యత, విద్యను నేర్పడం టీచర్ల బాధ్యత.ఈ రెండింటిని ఉపయోగించుకుని జీవితంలో అత్యున్నత శిఖరాలకు ఎదగడం విద్యార్థుల బాధ్యత. విద్యార్థులు క్రమశిక్షణతో మంచిగా చదువుకుని జీవితంలో ఉన్నత స్థితికి చేరాలని మనఃస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. వికారాబాద్ జిల్లాకు సంబంధించి ఉపాధ్యాయులు కష్టపడి వచ్చే విద్యా సంవత్సరంలో మంచి ఫలితాలను తీసుకురావాలని కోరారు. రాష్ట్ర ఖజానా పరిస్థితులు మెరుగైన తరువాత ఇచ్చిన అన్ని హామీలను అమలు చేస్తామన్నారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన అధ్యాపకులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. చీఫ్ విఫ్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ పేద విద్యార్థులను ఉన్నత శిఖరాలకు తీసుకువచ్చే బాధ్యత ఉపాధ్యాయులదేనన్నారు. ప్రభుత్వ పాఠశాలల పిల్లలను బావి భారత పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదేనని ఆయన అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో పేద విద్యార్థులకు దగ్గరుండి చదువు చెప్పి పై చదువులకు ప్రోత్సహిస్తూ తల్లి తండ్రుల తర్వాత ఉపాధ్యాయుల దే బాధ్యత



తీసుకున్తున్నరన్నారు. చేవెళ్ళ శాసన సభ్యులు కాలే యాదయ్య మాట్లాడుతూ డాక్టర్ సర్వే పల్లి రాధా కృష్ణ ఉపాధ్యాయ వృత్తి నుండి రాష్ట్ర పతి స్తాయి వరకు ఎదగడం లో ప్రత్యేక మైన స్తానం ఉపాధ్యాయుల దే నని, మాడల్ స్కూల్స్ మరియు గురుకుల పాటశాలలు ప్రభుత్వం ఏర్పాటు చేయడము జరిగిందన్నారు. ప్రజా పాలన వచ్చిన తర్వాత ఉపాధ్యాయులకు ప్రమోషన్లు ఇవ్వడం జరిగిందన్నారు. పరిగి శాసన సభ్యులు రామ్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ వికారాబాద్ జిల్లా లో ఉత్తమ ఉపద్యాయులుగా 50 మందికి సన్మానం అవార్డ్స్ ఇవ్వడం అభినందనీయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు పెద్ద పీట వేసిందన్నారు. ఎస్సి, ఎస్ టి, బిసి, మైనార్టీ ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ఏర్పాటుకు 200 కోట్ల రూపాయలతో 20 ఎకరాలలో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సమాజంలో మార్పుకు ఉపాధ్యాయులే మఖ్యమని , ఈ సందర్బంగా అందరికి అభినందనలు తెలిపారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక అయిన ఉపాధ్యాయులకు శాలువా, జ్ఞాపిక, మరియు ప్రశంసా పత్రం అందజేసి సన్మానించారు.ఈ కార్యక్రమములో అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుదీర్, అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్ చౌదరి, జిల్లా విద్యా శాఖ అధికారిని రేణుకా దేవి, మండల విద్యాదికారులు, ప్రదాన ఉపాధ్యాయులు , ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు , సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఈద్ మిలాద్ ఉన్ నబీ





**వికారాబాద్(ప్రజా స్వరం) :**
ఈద్ మిలాద్ ఉన్ నబీ సందర్భంగా ముస్లిం సోదరులు వికారాబాద్ జిల్లాలో ఘనంగా పండుగను జరుపుకున్నారు. వికారాబాద్ పట్టణంలో నిర్వహించిన ర్యాలీలో తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ పాల్గొన్నారు.



## సమాజాన్ని మార్చే శక్తి గురువుకే ఉంది

### మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శ్రీనివాస్

**జవహర్ నగర్, సెప్టెంబర్ 5,( ప్రజాస్వరం) :**
సమాజాన్ని మార్చే శక్తి ఒక గురువుకే ఉందని జవహర్ నగర్ డిప్యూటీ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా బాలాజీ నగర్ లోని జిల్లా పరిషత్ పాఠశాలలో ఉపాధ్యాయులకు ఆయన సన్మానం నిర్వహించారు. విద్యార్థులను నాణ్యమైన పౌరులుగా తీర్చిదిద్ది దేశ కీర్తి ప్రతిష్టలను పెంచే శక్తి గురువుకుందన్నారు గురువు స్థానం ఎప్పుడు అత్యున్నతమైన స్థానమేనని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, నాయకులు రెడ్డి శెట్టి మహేష్, ఎండి నయీమ్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం



**జవహర్ నగర్, సెప్టెంబర్ 5, (ప్రజాస్వరం):**
ప్రధాని నరేంద్ర మోదీ,కేంద్ర ప్రభుత్వం పేద మధ్య తరగతి ప్రజలను దృష్టిలో ఉంచుకొని జీఎస్టీ స్లాబ్ రేట్లు తగ్గించడంతో నిత్యవసర వస్తువుల ధరలు తగ్గడంతో పాటు మెడికల్, లైఫ్ ఇన్సూరెన్స్ పై జీఎస్టీని పూర్తిగా ఎత్తివేయడంతో హర్షం వ్యక్తం చేస్తూ శుక్రవారం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలాజీ నగర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి బిజెపి నాయకులు పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ పశ్చిమ శాఖ బిజెపి అధ్యక్షులు కమల్,నాయకులు రంగుల శంకర్ నేత, కుర్ర పుణ్యారాజు, మహేందర్ యాదవ్, మరాటి బాబు, లిఖిత యాదవ్, రెడ్డిశెట్టి మాధవి, అశోక్ గౌడ్,వేపుల సన్నీ, ముచ్చర్ల యాదగిరి, శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మీ రెడ్డి, రవి ముదిరాజ్, కాషాపూర్ అనిల్, ఈశ్వర్ రెడ్డి, రామ్ లాల్, ధర్మేందర్, తదితరులు పాల్గొన్నారు.

## అన్నదానంలో పాల్గొన్న మాజీ డిప్యూటీ సీఎం

**మన్యం జిల్లా, సెప్టెంబర్ 5 ( ప్రజాస్వరం ) :**
గణేష్ నవరాత్రి మహోత్సవంలో భాగంగా ఈరోజు సాలూరు మండలం మామిడిపల్లి గ్రామం బెవరవీధిలో ఆంధ్రప్రదేశ్ మాజీ ఉపముఖ్యమంత్రి రాజన్నదొర హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ



సువ్వాడ, సర్పంచ్ రామకృష్ణ, వైస్ సర్పంచ్ త్రినాథ్, శ్రీనివాసరావు, రమణ తదితరులు పాల్గొన్నారు.

## బారసాల వేడుకల్లో ఎమ్మెల్యే

**మన్యం జిల్లా, సెప్టెంబర్ 5 ( ప్రజాస్వరం) :**
కురుపాం మండల కేంద్రంలో శుక్రవారం నాడు అజ్జాడ గోపాల్ బుడ్డెంఖర్జ వాస్తవ్యులు మనవరాలు కోలా జోయ బారసాల కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరిపాల్గొన్నారు. ఎమ్మెల్యే పాపని స్వయంగా ఎత్తుకొని ఆడించారు. పాపని ఆశీర్వదించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కేవీ కొండయ్య, అరకు



పార్లమెంట్ అధికార ప్రతినిధి డొంకాడ రామకృష్ణ, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి కోలా రంజిత్ కుమార్, కర్రీ శ్రీను, బలరామకృష్ణ పాల్గొన్నారు.

## హనుమాన్ మందిరంలో అన్నదానం



**వికారాబాద్ (ప్రజా స్వరం):**
వికారాబాద్ పట్టణంలోని న్యూ గంజ్ హనుమాన్ మందిరంలో జరిగిన అన్నప్రసాదం వితరణ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ పాల్గొన్నారు. భక్తులతో కలిసి అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక పూజలు చేశారు.

## గంగమ్మ ఒడికి చేరిన గణనాథుడు



**శామీర్ పేట సెప్టెంబర్ 05 ( ప్రజాస్వరం ) :**
గణేష్ నవరాత్రి ఉత్సవల సందర్భంగా 9 రోజులు తిరోక్క సాంస్కృతిక కార్యక్రమాలతో ఉద్ధమర్రి గ్రామ గణేష్ ఉత్సవాలు ఘనంగా జరుపుకున్నారు. శుక్రవారం సాంప్రదాయబద్ధంగా శోభయాత్రతో గంగమ్మ ఓడికి గణనాథుడుని చేర్చారు. మూడు చింతలపల్లి మండలంలోని ఉద్ధమర్రి గ్రామంలో గణపతిని శివాలయంలో ఉత్సవా కమిటీ ఎర్పాటు చేయగా గణేష్ మండప నిర్వాహకులు వివిధ రూపాల్లో ఏర్పాటు చేసిన గణనాథుడుని ట్రాక్టర్ వాహనం ద్వారా చక్కటి అలంకరణను చేసి సాంప్రదాయ వస్త్రాలను ధరించి భజన పాటలు సాంస్కృతిక కార్యక్రమాలు మహిళలు చిన్నారుల కోలాట నృత్యాల మధ్య శుభయాత్ర నిర్వహించి సమీపంలోని చెరువు, కుంటలో అందుబాటులో ఉన్న శామీర్ పేట బోనగిరి నది తీరాలలో గణనాథుడుని నిమజ్జనం చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మున్సిపల్ అధికారులు, పోలీసులు ముందస్తు అప్రమత్త చర్యలు చేపట్టి నిమజ్జన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ భక్తులు పాల్గొని నిమర్జనం విజయవంతం చేశారు...

## పోలీసుల సూచనలు పాటించాలి

- **జినోమ్ వ్యాలీ సీఐ గోపగాని గురువయ్య**

**శామీర్ పేట సెప్టెంబర్ 5 (ప్రజాస్వరం) :**
విగ్రహాలను తీసేటప్పుడు మరియు ఊరేగింపు చేసేటప్పుడు కరెంటు స్తంభాలను, కరెంట్ వైర్ల ను గమనించి షార్ట్ సర్క్యూట్ కి గురి కాకుండా తగు జాగ్రత్త లు తీసుకోగలరు. ఒకవేళ మార్గ మధ్యలో ఎక్కడైనా ఎలక్ట్రిక్ వైర్లు క్రిందికి ఉన్నట్లయితే ఎలక్ట్రిక్ డిపార్ట్మెంట్ వారిని సంప్రదించగలరు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఇనుప వస్తువుల తోటి, తడిగా ఉన్న వస్తువులతోటి వాటిని తొలగించే ప్రయత్నం లేదా పైకి లేపే ప్రయత్నం చేయవద్దు. ఊరేగింపులో డీజే లను ఎట్టి పరిస్థితుల్లో ఉపయోగించరాదు. ఒకవేళ ఎవరైనా ఉపయోగించినట్లయితే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోబడును. ఊరేగింపు చేసేటప్పుడు రోడ్డుకు ఎడమవైపులో వెళుతూ, వచ్చే పోయే వారికి దారి ఇవ్వగలరు. దీనికై వాలంటీర్లను పెట్టుకోగలరు. ఊరేగింపుకి ఉపయోగించే ట్రక్కు, ట్రాక్టర్ ఇతర వాహనాలను నడపటనికి అనుభవజ్ఞులైన డ్రైవర్లను మాత్రమే పెట్టుకోగలరు. ఊరేగింపు సమయంలో చిన్న పిల్లలు వాహనాల కిందికి, వెనకాలకు వెళ్లే ప్రమాదం ఉన్నది, కావున ఊరేగింపుకి ఉపయోగించే వాహనానికి



చుట్టుపక్కల వాలంటీర్లను ఉంచగలరు. వాహనం రివర్స్ చేసే సమయంలో తగు జాగ్రత్త లు తీసుకోగలరు. నిమజ్జన సమయంలో ఎట్టి పరిస్థితుల్లో చిన్న పిల్లలను చెరువుల దగ్గరికి తీసుకురావద్దు. ఒకవేళ తీసుకు వస్తే వారి భద్రత పట్ల ప్రత్యేక శ్రద్ధ కనపర్చాలి. ఊరేగింపు సమయంలో జేబు దొంగలు వారి చేతి వాటాన్ని ప్రదర్శిస్తారు కావునా భక్తులు వారి సెల్ ఫోన్లను ఇతర విలువైన వస్తువులను జాగ్రత్తగా పెట్టుకోగలరు. పై సూచనలు పాటిస్తూ, పోలీసు వారికి సహకరిస్తూ గణేష్ నిమజ్జనం సంతోషంగా జరుపుకోవాలని జినోమ్ వ్యాలీ సిఐ గోపగాని గురువయ్య భక్తులకి విజ్ఞప్తి చేసారు.

# కల్వకుంట్ల పొయో...దేవనపల్లి వచ్చె

హైదరాబాద్, ప్రజాస్వరం



మారిన కవిత ఇంటిపేరు! రాజకీయాలు క్రూరమైనవి. తేడా వస్తే తల్లి, తండ్రి, మామ, కూతురు, అల్లుడు ఏవీ గుర్తుకు రావు. ప్రయోజనాలు ఒక్కటే ప్రధానం. రాజకీయాలు క్రూరమైనవి. తేడా వస్తే తల్లి, తండ్రి, మామ, కూతురు, అల్లుడు ఏవీ గుర్తుకు రావు. ప్రయోజనాలు ఒక్కటే ప్రధానం. బీఆర్ఎస్‌కు కొరకరాని కొయ్యగా మారిన కేసీఆర్ తనయ కల్వకుంట్ల కవిత, సొంత పార్టీ శ్రేణులకు టార్గెట్ అయ్యారు. రాజకీయ ప్రత్యర్థుల అస్త్రాలను అందిస్తూ, పార్టీని బద్నాం చేస్తోందని కవితపై బీఆర్ఎస్ కార్యకర్తలు , నాయకులు రగిలిపోతున్నారు. ఈ నేపథ్యంలో రెండు రోజుల నాడు కవితను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు సస్పెండ్ చేశారు. ఆ మరుసటి రోజు బీఆర్ఎస్ ప్రాథమిక సభ్యత్వానికి, పార్టీ ద్వారా వచ్చిన ఎమ్మెల్సీ పదవికి ఆమె రాజీనామా చేశారు. దీంతో ఆమెకు బీఆర్ఎస్‌తో సంబంధాలు తెగిపోయాయి. ఇదే సందర్భంలో కల్వకుట్ల కవిత ఇంటి పేరును కూడా బీఆర్ఎస్ మార్చేసింది. దేవనపల్లి కవిత అని ఆమెను పిలవడం ఆసక్తికర పరిణామం. కవిత భర్త అనిల్‌కుమార్ ఇంటిపేరు దేవనపల్లి. ఇంతకాలం కవిత తన పుట్టింటి ద్వారా సంక్రమించిన ఇంటిపేరుతోనే రాజకీయంగా పాపులర్ అయ్యారు. అయితే కుటుంబ సభ్యులతో ఏర్పడిన విభేదాలు కాస్త, రాజకీయ రంగు పులుము కోవడంతో అటు వైపు నుంచి కూడా అదే రేంజ్‌లో ఎదురు దాడికి దిగుతున్నారు. అందుకే కవితకు కల్వకుంట్ల ఇంటి పేరుకు సంబంధం లేదని ప్రచారం మొదలు పెట్టారు. ఇకపై మెట్టినింటి ఇంటిపేరుతోనే రాజకీయంగా ఏదైనా చూసుకోవాలని బీఆర్ఎస్ అభిప్రాయం. వైఎస్ జగన్‌తో రాజకీయంగా విభేదించిన షర్మిల విషయంలోనూ వైసీపీ ఇదే స్టాండ్ తీసుకున్న సంగతి తెలిసిందే. షర్మిల భర్త అనిల్‌కుమార్ ఇంటి పేరు మొరుసుపల్లి. అయితే షర్మిల మాత్రం తన తండ్రి వైఎస్సార్ పేరు ప్రతిష్టలను వాడుకుంటున్నారు. షర్మిల రాజకీయ అడుగులు తమ నాయకుడు జగన్‌కు నష్టం తెస్తుండడంతో ఆమెతో వైఎస్సార్ కుటుంబానికి సంబంధం లేదని వైసీపీ నాయకులు, కార్యకర్తలు అంటున్న మాట. అందుకే ఆమె వైఎస్ షర్మిల కాదు...మొరుసుపల్లి అని వైసీపీ శ్రేణులు చెప్పడం.బీఆర్ఎస్ కు, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసిన కవిత తన ట్విట్టర్ హ్యాండిల్ లో కూడా ఆ మార్పులు చేశారు. ఇంతకు ముందు ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ అని పెట్టుకున్న కవిత ఇప్పుడు వాటిని తీసేశారు. కేవలం మాజీ ఎంపీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు అని పెట్టుకున్నారు. అదే విధంగా ట్విట్టర్ అకౌంట్ లో బీఆర్ఎస్ లోగోను కూడా తీసేశారు. ఎడుమ వైపు ఉన్న కారు గుర్తును తొలగించారు కల్వకుంట్ల కవిత. మూడు రోజులు క్రితం కవిత మీడియా సమావేశంలో సంచలన వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే.. వ్యాఖ్యలు చేసిన అనంతరం బీఆర్ఎస్ సంచలన నిర్ణయం తీసుకోవడం.. మళ్లీ కవిత కొత్త విషయాలు చెప్పడం అన్నీ రెండు రోజుల గ్యాప్ ల్లోనే అయిపోయాయి. ముందుగా కేసీఆర్ బద్నాం కావడానికి కారణం ఇద్దరు, ముగ్గురే కారణం అని చెప్పింది.. 'హరీష్ రావు, సంతోష్ రావు, మెగా కృష్ణా రెడ్డి వల్లే కేసీఆర్ ఇన్ని మాటలు పడుతున్నారు. నా మీద కూడా అనేక ఆరోపణలు చేశారు. కానీ నేను వాటిని తట్టుకుని నిలబడ్డాను. హరీష్ రావు, సంతోష్ లు అవినీతి అనకొండలు. కేసీఆర్ చుట్టూ అవినీతి అనకొండలు చేరి మరకలంటిస్తున్నారు' అని ఎమ్మెల్సీ కవిత ఘాటు వ్యాఖ్యలు చేశారు. అన్నంత పనే చేసిందిగా.. ఇద్దరి ఇరిగేషన్ అధికారుల వద్ద వందల కోట్లు దొరికాయని కూడా కవిత ఆరోపణలు చేశారు. 'అధికారుల వెనుక ఎవరున్నారో దర్యాప్తు చేయండి.. కాళేశ్వరం అవినీతిలో హరీష్‌రావు పాత్ర లేదా..? అందుకే హరీష్ ను ఇరిగేషన్ మంత్రిగా తొలగించారు.. వాళ్ల స్వార్థం కోసమే అవనీతికి పాల్పడ్డారు' అని వ్యాఖ్యానించారు. కేసీఆర్ పై సీబీఐ కేసుల దాకా వచ్చాక పార్టీ ఉంటే ఎంత, పోతే ఎంత? అని కూడా మాట్లాడారు. ఇప్పుడు అన్నట్టుగానే బీఆర్ఎస్ పేరు, లోగోను ట్విట్టర్ నుంచి తీసేశారు



# ఆందోళనలో రైతులు

వరంగల్, ప్రజాస్వరం

యూరియా కోసం రైతుల ఆగ్రహం కట్టలు తెంచుకుంది. యూరియా కోసం గంటల తరబడి లైన్ లో వేచివున్న రైతులకు యూరియా లేదని చెప్పడంతో కోపోద్రిక్తులయ్యారు. ఆగ్రహంతో ఎరువులు అమ్మే షాపుపై దాడి చేశారు. రాళ్ల వర్షం కురిపించారు. అంతేకాకుండా ఆ షాపు గోదాంలో ఉంచిన యూరియా బస్తాలను ఎత్తుకెళ్లారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని గ్రోమోర్ షాపు ముందు యూరియా కోసం సుమారు 4 వందల మంది ఉదయం నుంచి వేచి చూస్తున్నారు. తమ వంతు ఎప్పుడు వస్తుందా అని ఆశగా నిద్రాహారాలు మానేసి షాపు ఎదుటే నిలబడి ఉన్నారు. అయితే సాయంత్రానికి యూరయా అయిపోయిందని గ్రోమోర్ షాపు యజమాని మూసేసి వెళ్లిపోయాడు. ఉదయం నుంచి కాళ్లు వాచిపోయేలా నిలబడి ఉన్న రైతులు ఆ మాట విన్నాక ఆగ్రహంతో ఊగిపోయారు. ఎరువులు లేవని చెప్పడం ఏంటని నిలదీశారు. కోపాన్ని పట్టలేని రైతులు కొందరు షాపుపై రాళ్ల దాడి చేశారు. షాపు ఎదుట ఉన్న చెక్కలకు నిప్పు పెట్టారు. ఇన్ని చేసిన ఆగ్రహం చల్లారని రైతులు షాపునకు అనుబంధంగా ఉన్న గోదాంపై దాడి చేశారు. అందులో ఉన్న ఎరువుల బస్తాలు మోసుకెళ్లారు. పరిస్థితి చేయిదాటిపోయిందని గ్రహించిన షాపు యజమాని పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అందుకున్న వెంటనే పోలీసులు రంగప్రవేశం చేశారు. గోదాం నుంచి ఎరువులు ఎత్తుకెళ్లిపోతున్న రైతులను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో రెండు వర్గాల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ఇటు రైతులు వెనక్కి తగ్గకపోవడంతో పోలీసులు సీరియస్ యాక్షన్‌కు దిగారు. ఉద్రిక్తతను తగ్గించేందుకు కొందు పోలీసులు రైతులతో మాట్లాడి వారిని శాంతింపజేయడంతో వివాదం ముగిసింది. భాగంగా గోదాంలో ఉన్న యూరియా పంపిణీ చేస్తామని రైతులకు పోలీసులు హామీ ఇచ్చారు. దీంతో అప్పటికప్పుడు రైతులను క్యూలో నిలబెట్టి ఒక్కోరైతుకు ఒక్కో బస్తా పంపిణీ చేశారు.

**సీఎం కామెంట్స్**

యూరియా కొరతపై సీఎం రేవంత్ కీలక వ్యాఖ్యలు. యూరియా కొరతపై సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. యూరియా పంపిణీపై రాష్ట్రంలో అసత్య ప్రచారాలు ఎక్కువగా జరుగుతున్నాయని చెప్పారు. 'రైతులు చాలా సేపు లైన్ లో నిలబడి అలిసిపోతున్నారు.. అసలు యూరియానే లేదని చెబుతున్నారు. రాష్ట్రంలో యూరియా సరిపడా అందుబాటులో ఉంది. అయితే అందరూ ఒకే దగ్గర ఉండేసరికి లైన్ పెద్దగా ఉంటుంది. క్యూలో చివర ఉన్న వాడికి యూరియా పంపిణీ చేయాలంటే 8 గంటల సమయం పడుతుంది. ఆ 8 గంటలు లైన్ లో నిలబడ లేక సహనం లేక ధర్నాలకు దిగుతున్నారు. యూరియా కేంద్రం వద్ద ఉన్న రైతులను కొంత మంది కావాలనే తీసుకెళ్లి, రోడ్డుపై కూర్చోపెడుతున్నారు. ధర్నాలు చేస్తున్నారు. రాష్ట్ర ప్రజలు ఇవన్నీ గమనిస్తున్నారు' అని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.

# సీబీఐ కేసు తేలేనా

- బీజేపీ కోర్టులోకి బంతిని నెత్తిన రేవంత్

హైదరాబాద్, ప్రజాస్వరం




ఇటీవల కాలంలో రాష్ట్రమంతా కాళేశ్వరం ప్రాజెక్టు, కేసీఆర్, హరీశ్‌రావు పేర్లు విస్తృతంగా వినిపిస్తున్నాయి. దీనికి ప్రధాన కారణం కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరంపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ద్వారా విచారణ చేపట్టి, ఆ కమిషన్ నివేదికపై అసెంబ్లీలోనూ చర్చ జరపడమే.చర్చ సందర్భంగా కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలోని లోపాలు, అవినీతి ఆరోపణలు, జరి గిన అవకతవకలను బయటపెట్టేందుకు కేసును సీబీఐకి అప్పగిస్తూ రాష్ట్ర ప్రభు త్వం సంచలన నిర్ణయం తీసుకుంది. కానీ దర్యాప్తు చేపట్టే సీబీఐపైనే పెదవి విరుపులు కనిపిస్తున్నాయి. గత కొన్ని ఏళ్లుగా సీబీఐ చేపట్టిన కేసులు, శిక్షా రేటు, నేర నిరూపణ వంటి అంశాలు ఈ నిర్లిప్తతకు కారణం అవుతున్నాయి.సీబీఐ పనితీరు రోజురోజుకీ నిరాశాజనకంగా ఉంటోందనే వాదన వినిపిస్తోంది. అవినీతి కట్టడికి ప్రతి రాష్ట్రంలో ఏసీబీ ఉన్నప్పటికీ రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా ఉండాలనే ఉద్దేశంతో సంక్లిష్టమైన, హైప్రొఫైల్ కేసుల్ని సీబీఐకి అప్పగిస్తూ వస్తున్నారు. కానీ గత రెండు దశాబ్దాలుగా కేంద్రంలో ఎవరు అధికారంలో ఉన్నా సీబీఐకి మాత్రం చెడ్డపేరు వస్తున్నది. సీబీఐ గణాంకాలు పరిశీలిస్తే ఆ సంస్థ ఛేదించిన కేసుల కంటే, పెండింగ్ కేసులే అధికంగా ఉన్నాయని స్పష్టమవుతున్నది. సీబీఐ దర్యాప్తు చేస్తున్న 7,072 అవినీతి కేసుల విచారణ వివిధ కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్నాయి. వాటిలో 379 కేసులు 20 సంవత్సరాలకు పైగా ఉన్నాయని సెంట్రల్ విజి లెన్స్ కమిషన్(సీవీసీ) తాజా వార్షిక నివేదిక తెలిపింది. డిసెంబర్ 31, 2024 నాటికి మొ త్తం కేసుల్లో 1,506 కేసులు మూడు సంవత్సరాల కంటే తక్కువ కాలం, 791 కేసులు మూడు నుంచి ఐదు ఏళ్ల మధ్య, 2,115 కేసు లు ఐదు నుంచి 10 ఏళ్ల వరకు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపింది.2,281 అవినీతి కేసు లు 10 నుంచి 20 ఏళ్లుగా, 379 కేసులు 20 ఏళ్ల కంటే ఎక్కువ కాలం విచారణ పెండింగ్‌లో ఉన్నాయని యాంటీ కరప్షన్ వాచ్ డాగ్ ఇటీవల విడుదల చేసిన నివేదిక తెలిపింది. నివేదిక ప్రకారం సీబీఐ, నిందితులు దాఖలు చేసిన 13,100 అప్పీళ్లు వివిధ హైకోర్టులు, సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉన్నాయి. వీటిలో 606 అప్పీళ్లు 20 ఏళ్లకు పైగా, 1,227 అప్పీళ్లు 15 నుంచి 20 ఏళ్లు, 2,989 అప్పీళ్లు 10 నుంచి 15 ఏళ్లు, 4,059 అప్పీళ్లు ఐదు నుంచి 10 ఏళ్లు, 1,778 అప్పీళ్లు రెండు నుంచి ఐదు ఏళ్లు, 2,441 అప్పీళ్లు రెండేళ్ల లోపు పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొంది. 2024లో 644 కేసుల్లో తీర్పులు వెలువడ్డాయి.వీటిలో 392 కేసుల్లో దోషులు, 154 కేసుల్లో నిర్దోషులుగా తేలారు. 21 కేసులను డిస్‌ఛార్జ్ చేయగా, 77 కేసులను ఇతర కారణాలతో కొట్టివేసినట్టు తెలిపింది. 2024 చివరి నాటికి, అవినీతియేతర కేసులు సహా 11,384 కోర్టు కేసులు వివిధ కోర్టులలో విచారణలో పెండింగ్‌లో ఉన్నాయని స్పష్టం చేసింది. 2024లో సీబీఐ 807 కేసులు నమోదు చేసిందని, వాటిలో 674 సాధారణ కేసులు కాగా, 133 ప్రాథమిక విచార ణలు ఉన్నాయని సీవీసీ నివేదిక పేర్కొంది.807 కేసుల్లో 111 కేసులు న్యాయస్థానాల ఆదేశాల మేరకు, 61 కేసులు రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి వచ్చి న సూచనల ఆధారంగా విచారణ చేపట్టినట్టు తెలిపింది. 2024లో 1,005 కేసుల్లో సీబీఐ దర్యాప్తు పూర్తి చేయగా ఏడాది చివరినాటికి మొత్తం 832 కేసులు పెండింగ్‌లో ఉన్నాయని వెల్లడించింది. డిసెంబర్ 31, 2024 నాటికి సీబీఐ నమోదు చేసిన మొ త్తం 529 అవినీతి కేసులు దర్యాప్తు పెండింగ్‌లో ఉన్నాయి. వీటిలో 56 కేసులు ఐదేళ్లకు పైగా, 60 కేసులు మూడేళ్లకుపైగా, 64 కేసు లు రెండేళ్లకుపైగా, 64 కేసులు మూడేళ్లకుపైగా, 108 కేసులు ఏడాది నుంచి రెండేళ్ల లోపు, 241 కేసులు ఏడాది కంటే తక్కువ కాలంగా పెండింగ్‌లో ఉన్నాయి. సీబీఐతో పాటు ఈడీని కుడా రాజకీయ జోక్యం లేకుండా స్వయం ప్రతిపత్తి గల సం స్థలుగా తీర్చిదిద్దనంతవరకు ఆ సంస్థలు ప్ర త్యర్థి రాజకీయ నాయకులపై చేసే దాడులు, పెట్టే కేసులపై అనేక అనుమానాలు, ప్రశ్నలు వస్తూనే ఉంటాయి. సీబీఐ విచారించిన కేసు ల్లో 2021 నాటికి శిక్షా రేటు 60 శాతంగా ఉంది.ఈ శిక్షా రేటు 2010కి ముందు 70 శాతం వరకు ఉండేది. మద్రాస్ హైకోర్టుకు సమర్పించిన సమాచారాన్ని బట్టి సీబీఐ పెట్టిన కేసుల్లో 40 శాతం కూడా నేర నిరూపణ కాలేదు. సీబీఐ నేరారోపణ చేసినట్ల యతే నేరం నిరూపించాల్సిన బాధ్యత సీబీఐపైనే ఉంటుంది. కానీ సగం కేసుల్లో కూడా నేర నిరూపణ చేయకపోవడం గమనార్హం.ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) నేరం ఆరోపిస్తుంది. ఆరోపణలు ఎదుర్కొనే వ్యక్తి తాను నిర్దోషినని నిరూపించుకోవాలి. కానీ ఈడీకి నేర నిరూపణ బాధ్యత ఉండదు. లోక్‌సభలో ఆర్థికశాఖ సహాయ మంత్రి చెప్పిన వివరాల ప్రకారం 2004 మధ్యకాలం లో 112 ఈడీ సోదాలు జరిగాయి. వీటిలో రూ. 5,346.16 కోట్ల ఆస్తులను అటాచ్ చేశా రు. 104 ప్రాసిక్యూషన్ ఫిర్యాదులు నమోదయ్యాయి. కానీ మోడీ హయాంలో 2014 22 మధ్య కాలంలో ఏకంగా 2,974 సోదా లు జరిగాయి. రూ.95,432.08 కోట్ల ఆస్తుల అటాచ్‌మెంట్లు, 839 ప్రాసిక్యూషన్ ఫిర్యాదులు నమోదైనట్టు గణాంకాలు చెబు తున్నాయి. సీబీఐ గత పదేళ్లలో టేకప్ చేసి న కేసుల్లో అధిక శాతం కొలిక్కిరాకపోవడం కూడా దర్యాప్తు సంస్థ ప్రతిష్ఠను దెబ్బతీసింది. సీబీఐ డైరెక్టర్, జాయింట్ డైరెక్టర్ ఓ కేసు విషయం లో ఘర్షణ పడటం సీబీఐని మరిం త భ్రష్టు పట్టించింది. కోల్ స్కామ్, కామన్వెల్త్ స్కామ్ వంటి చాలా కేసులు ఇంకా తేలలేదు.కేవలం కేసుల నమోదు సమయంలో సెన్సేషనే తప్ప.. ఫలితం మాత్రం వెలువడటం లేదు. సీబీఐకి చిత్తం వచ్చినట్టుగా దర్యాప్తు వేగవంతం చేయడం, ఇష్టం లేకపోతే కేసులు సాగదీయటం లాం టి ధోరణులు కూడా విమర్శలకు కారణమవుతున్నాయి. సీబీఐ కేసులు నమోదు చేసినంత స్థాయిలో శిక్ష లు పడకపోడవం ఆ సంస్థ విశ్వసనీయతకు భంగం కలిగిస్తోంది. కేంద్రం లో అధికారంలో ఉన్నవారి ఆదేశాల మేరకు విచారణ చేసే తీరు కూడా సీబీఐకి తలవంపులు తెచ్చింది.లక్ష ల కోట్ల కుంభకోణం జరిగిపోయిం ది.. దేశ సంపద లూటీ చేశారనే సం చలన ఆరోపణలతో కేసులు నమో దు చేసే సీబీఐ, ఏళ్ల తరబడి విచారణ సాగదీసి.. కొండను తవ్వి ఎలు కను పడుతోంది. గతంలో సీబీఐ దర్యాపులంటే అవినీతిపరుల్లో భ యం ఉండేది. కానీ ఇప్పుడు సీబీఐని మేనేజ్ చేయడానికి చాలా పద్ధతులున్నాయన్న దుస్థితి వచ్చిం ది. సీబీఐ వంటి దర్యాప్తు సంస్థలు పారదర్శకంగా ఉండాలి. కానీ స్వ యం ప్రతి పత్తి గల సంస్థలపై అటు కేంద్రం, ఇటు రాష్ట్ర ప్రభుత్వాలు ఆధిపత్యం ప్రదర్శించాలని చూడ టం వాటికి చెడపేరు తెస్తున్నది. కేసులను దర్యాప్తు చేయడంలో సీబీ ఐ అవలంభిస్తున్న జాప్యం చేసే ధోరణిపై సర్వత్రా అనుమానాలు వినిపిస్తున్నాయి. తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని కాళేశ్వరం అవినీతి కేసు ను సీబీఐకి అప్పగించింది. ప్రాజెక్టు స్థలం మార్పు, నిర్మాణ వ్యయాన్ని ఏకంగా లక్ష కోట్లకుపైగా పెంచిన నేపథ్యంలో దీనిపై తీవ్ర ఆరోపణలు ఉన్నాయి. మాజీ సీఎం కేసీఆర్, మాజీ నీటి పారుదల శాఖ మం త్రి హరీష్‌రావు ప్రధాన నిందితులుగా ఉన్నారు.వాస్తవానికి 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అధికారం కో ల్పోవడానికి కాళేశ్వరం ప్రాజెక్టులోని బ రాజ్ కుంగుబాటే ప్రధాన కారణం. ఈ నేపథ్యంలో 2028 అసెంబ్లీ ఎన్నికల లో పు కాళేశ్వరం అవినీతిపై దర్యాప్తు పూర్తి చేయాల్సిన అవసరం ఎంతో ఉంది. కానీ సీబీఐ దర్యాప్తులో జరిగే జాప్యం పరిశీలిస్తే అంత త్వరగా కాళేశ్వరం కేసు దర్యా ప్తు పూర్తి అవుతుందా అని అనుమానం వ్యక్తం చేస్తున్నారు.రాష్ట్ర ప్రభుత్వం జనరల్ కన్సెంట్‌ను ఎత్తేసి మరీ సీబీఐని రాష్ట్రంలోకి ఆహ్వానించి కాళేశ్వరం కేసు అప్పగించింది. ఈ క్రమంలో సీబీఐ కేసు దర్యాప్తు త్వరితగతిన పూర్తి చేయడంపై దృష్టి సారిస్తుందో, లేదో చూడాలి. అయి తే రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కాళేశ్వరంపై కమిషన్ వేసి విచారణ జరిపించింది.కేసును సీబీఐకి అప్పగించింది. దర్యాప్తు పూర్తిచేసి దోషులను బయటపెడితే కాంగ్రెస్‌కు రాజకీయంగా కలిసి వచ్చే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్‌కు ఆ రకమైన అవకాశం ఇవ్వడానికి కేంద్రంలోని బీజేపీ సిద్ధంగా లేనిపక్షంలో సీబీఐ దర్యాప్తులో తప్పనిసరిగా జాప్యం జరుగుతుంది. ఈ క్రమంలో నిందితులుగా భావిస్తున్న వారు తప్పించుకునే అవకాశం ఉన్నది. దీంతో కాళేశ్వరం కేసులో సీబీఐ దర్యాప్తు తీరుపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.


# ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఘనంగా గణేష్ నిమజ్జనోత్సవాలు

- అందంగా అలంకరించిన రథాల్లో శోభయాత్ర
- గణనాధునికి వీడుకోలు పలుకుతున్న భక్తులు

కరీంనగర్, ప్రజాస్వరం

ఆదిదేవుడు విఘ్నాలను తొలగించే వినాయకుడి నవరాత్రి ఉత్సవాలు ముగిసాయి. విభిన్న ఆకృతుల్లో వాడవాడన కొలువైన గణనాధునికి నిమజ్జనంతో వీడ్కోలు పలుకుతున్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా గణేష్ నిమజ్జనోత్సవ వేడుకలు కన్నుల పండువలా జరుగుతున్నాయి. ఊరు వాడ తేడా లేకుండా గల్లి గల్లిన విభిన్న ఆకృతుల్లో వెలిసిన గణనాధులను రంగు రంగుల విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించిన రథాలలో గణనాధుని శోభయాత్ర నిర్వహిస్తున్నారు. ఆటపాటలతో గణనాధున్ని కొలుస్తూ ఘనంగా వీడ్కోలు పలుకుతున్నారు. తొమ్మిది రోజులపాటు ప్రత్యేక పూజలు అభిషేకాలు అందుకున్న బొజ్జ గణపతయ్యను గంగమ్మ ఒడికి సాగనంపారు. దక్షిణ కాశీగా పేరొందిన వేములవాడలో నిన్నటి నుంచే నిమజ్జనోత్సవం జరుగుతుంది. నిమజ్జనోత్సవం లో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తో పాటు కలెక్టర్ సందీప్ కుమార్ ఝ, ఎస్పీ మహేష్ బి గీతే పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కరీంనగర్ లో వెలసిన దాదాపు 3000 విగ్రహాలను కరీంనగర్ సమీపం లోని చింతకుంట కెనా ల్ మానకొండూరు చెరువులో కొత్తపెల్లి చెరువులో నిమజ్జనం చేస్తున్నారు. గణేష్ నిమజ్జనం సందర్భంగా కరీంనగర్ లో ట్రాఫిక్ ఆంక్షలు పెట్టారు. కరీంనగర్ వరంగల్, జగిత్యాల రూట్లో వాహనాలను దారి మళ్ళించారు. నిమజ్జనం శాంతియుతంగా కొనసాగేలా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. పకడ్బందీ ఏర్పాట్ల మధ్య ప్రశాంతంగా గణేశుని శోభయాత్ర సాగుతూ నిమజ్జనం జగుతుంది. శోభయాత్ర ద్వారా చారిత్రాత్మకమైన టవర్ సర్కిల్ ప్రాంతానికి గణేష్ విగ్రహాలు చేరుతుండగా అధికారులు రాజకీయ పార్టీల నేతలు పుర ప్రముఖులు ప్రత్యేక పూజలు నిర్వహించి ముందు నిమజ్జనానికి పంపిస్తున్నాను. బై బై గణేశా అంటూ గంగమ్మ ఒడికి సాగనంపారు.





# రాజన్న ఆలయం మూసివేత

రాజన్న సిరిసిల్ల, ప్రజాస్వరం

ఈనెల 7న సంభవించనున్న చంద్రగ్రహణం సందర్భంగా ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయాన్ని మూసివేస్తున్నట్లు ఆలయ అర్చకులు అధికారులు తెలిపారు. 7వ తేదీ ఆదివారం ఉదయం 11.25 గంటల నుంచి 8వ తేది సోమవారం తెల్లవారు జామున 3.45 గంటల వరకు ఆలయ మూసివేయనున్నట్లు అర్చకులు తెలిపారు. ఆదివారం ఉదయం శ్రీస్వామి వారికి మహా నివేదన సమర్పించిన అనంతరం 11.30 గంటలకు ఆలయం మూసివేసి, గ్రహణ మోక్షం అనంతరం తెల్లవారుజామున 3.45 గంటలకు ఆలయ సంప్రోక్షణ ఆలయ శుద్ధి, స్వామివారికి ప్రాతఃకాల పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు దర్శనాలకు అనుమతిస్తామని, ఈ రెండు రోజులపాటు భక్తుల ఆర్జిత సేవలను రద్దు చేస్తున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఆదివారం రాత్రి 9 గంటల 56 నిమిషాలకు ప్రారంభమై 1:26 నిమిషాల వరకు దాదాపు మూడున్నర గంటల పాటు రాహు గ్రస్త చంద్రగ్రహణం ఉంటుందని, శతభిష, పూర్వాభాద్ర నక్షత్రం, కుంభ రాశి వారు గ్రహణాన్ని చూడకూడదని గ్రహణ మోక్ష అనంతరం దానాలు నిర్వహించాలని, పిల్లలు వృద్ధులు, గర్భిణీలు జాగ్రత్తలు పాటించాలని ఆలయ అర్చకులు తెలిపారు.

ప్రజాస్వరం
PRAJASWARAM తెలుగు దినపత్రిక
06.09.2025
శనివారం | హైదరాబాద్
www.prajaswaramdaily.com




# సరూర్ నగర్ కట్టను పరిశీలించిన రాచకొండ సీపీ

**హైదరాబాద్, ప్రజాస్వరం**

రాచకొండ సీనీ సుధీర్ బాబు శుక్రవారం నాడు సరూర్ నగర్ కట్టను సందర్శించి చెరువు వద్ద జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం సిపి మాట్లాడుతూ.. వినాయక నిమర్జనం ఇప్పటివరకు 3వేలు గణనాధులు నిమజ్జనం కాగా, ఇంకా 20 వేల విగ్రహాల వరకు రాచకొండ పరిధిలోని పలు చెరువులు కుంటలలో నిమజ్జనానికి సిద్ధంగా ఉన్నాయని సుధీర్ బాబు తెలిపారు అలాగే ఇక్కడ ఎలాంటి ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్‌ఆ టంకం కలగకుండా అధికారులు, పోలీసులు షీ టీమ్స్ మరియు ఎస్ఓటీ టీం మరియు మెడికల్ ట్రీట్మెంట్ టీమ్స్ కూడా సిద్ధంగా ఉంచామని సుధీర్ బాబు తెలిపారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు సైతం పరిశీలించి అధికారులకు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. 12 వేల మంది పోలీసు అధికారులతో ఈ బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగింది. అధికారులతో కలిసి సరూర్ నగర్ చెవులో ఉన్న బోటులో ఎక్కి అక్కడి వాతావరణాన్ని పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు.



# మానవ సేవ కన్నా.. మిన్న ఏది లేదని చాటిన మహిళామణి మదర్ థెరిస్సా

- **సెప్టెంబర్ 5నాడు ఆమె వర్ధంతిని ప్రపంచ దాతృత్వ(చారిటీ) దినోత్సవంగా పాటిస్తున్నాం**
- **వారి సేవలు స్మరించుకుంటూ ఘన నివాళులు అర్పిస్తున్నా**
- **మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి**

**నల్గొండ, ప్రజాస్వరం:**

మానవ సేవ కన్నా.. మిన్న ఏది లేదని చాటిన మహోన్నత మహిళామణి మదర్ థెరిస్సా అని రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. మదర్ థెరిస్సా వర్ధంతి సందర్భంగా శుక్రవారం నాడు మంత్రి క్యాంపు కార్యాలయం ఇందిరా భవన్ లో మదర్ థెరిస్సా చిత్రపటానికి మంత్రి పుష్పాంజలి ఘటించారు. ఆమె స్థాపించిన మిషనరీస్ ఆఫ్ ఛారిటీ సంస్థ ద్వారా ప్రపంచవ్యాప్తంగా పేదలకు, నిస్సహాయులకు సేవలు అందించారని కొనియాడారు. ఆమె సేవలకు గాను 1979లో నోబెల్ శాంతి బహుమతి, 1980లో భారతదేశ అత్యున్నత పౌర పురస్కారమైన భారతరత్న అందుకున్నారని తెలిపారు. ఆమె మానవతా సేవలకు గుర్తుగా సెప్టెంబర్ 5న అంతర్జాతీయ దాతృత్వ(చారిటీ) దినోత్సవంగా పాటిస్తామని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి గుర్తు చేశారు. మంత్రి వెంట నివాళులు అర్పించిన వారిలో నల్గొండ ఎంపీ రఘు వీర్ రెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ స్థానిక నాయకులు, అధికారులు ఉన్నారు.

# పండగలను ప్రశాంతంగా జరుపుకోవాలి

**నల్గొండ, ప్రజాస్వరం:**

మన సంస్కృతీ సంప్రదాయాలను పాటిస్తూ పండగలను ప్రశాంతంగా జరుపుకోవాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. వినాయక నవరాత్రుల ముగింపు సందర్భంగా శుక్రవారం నల్గొండ జిల్లా కేంద్రంలోని పాత పట్టణం లోని హనుమాన్ పురాలో ఏర్పాటు చేసిన ఒకటవ నంబర్ వినాయక విగ్రహానికి మంత్రి పూజాధిక్యాలు నిర్వహించి గణేష్ శోభ యాత్రను ప్రారంభించారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ... నల్గొండ జిల్లాలో గడచిన 30 సంవత్సరాల నుండి ఎలాంటి సంఘటనలకు తావివ్వకుండా ప్రశాంత వాతావరణంలో వినాయక ఉత్సవాలను, నిమజ్జనాన్ని నిర్వహించుకోవడం సాంప్రదాయంగా వస్తున్నదని అన్నారు. ఈ సంవత్సరం కూడా అలాగే శాంతియుత వాతావరణం లో వినాయక శోభాయాత్ర, నిమజ్జనం నిర్వహించాలని యువతకు సూచించారు. ప్రత్యేకించి యువకులు ఎక్కడా అత్యుత్సాహం ప్రదర్శించవద్దని కోరారు. నల్గొండ పట్టణంలో మతసామరస్యంతో పాటు, అన్ని మతాలను గౌరవిస్తూనే అభివృద్ధిని కొనసాగిస్తున్నామన్నారు. 200 కోట్ల రూపాయలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణాన్ని మొదలు పెట్టామని, లతీఫ్ సాహెబ్ దర్గా గుట్ట ,బ్రహ్మంగారి గుట్టలకు 150 కోట్ల రూపాయలతో ఘాట్ రోడ్లు నిర్మిస్తున్నామని, 30% పనులు పూర్తయ్యాయని చెప్పారు. ప్రభుత్వం ఈ సంవత్సరం వినాయక మండపాలకు ఉచితంగా విద్యుత్తును ఇవ్వడం జరిగిందని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ అన్ని శాఖల సిబ్బంది గణేష్ ఉత్సవ కమిటీల సహకారంతో క్రమశిక్షణను పాటిస్తూ 9 రోజులపాటు జిల్లాలో గణేష్ నవరాత్రులను ప్రశాంతంగా జరుపుకున్నారని, గణేష్ శోభాయాత్ర తో పాటు, నిమజ్జనాన్ని కూడా ఇదేవిధంగా కొనసాగించాలని ఆమె కోరారు. నల్గొండ జిల్లాలో ప్రజలు గంగా, జమున ,తెహజీబ్ సాంప్రదాయాన్ని పాటిస్తారని అన్నారు . వినాయక నిమజ్జనం సందర్భంగా జిల్లా యంత్రాంగం తరఫున భక్తులకు అవసరమైన అన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రతి ఒక్కరూ చెడు అలవాట్లను మానుకొని మన పూర్వీకులు ఇచ్చిన ఆదర్శాలు, సందేశాల స్ఫురణతో నిమజ్జనంలో పాల్గొనాలని, ఒక సంకల్ప దీక్షతో అభివృద్ధికి పాటుపడాలని పిలుపునిచ్చారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ గణేష్ శోభయాత్ర, నిమజ్జనాన్ని పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా 2000 వేల మందితో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామని తెలిపారు.

# 22 తర్వాత ఈ వస్తువులు కొంటే మంచిది

**హైదరాబాద్, ప్రజాస్వరం**



అమెరికా 50 శాతం టారిఫ్ కొనసాగుతున్న వేళ కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. GST కౌన్సిల్ బుధవారం దేశ పన్ను విధానంలో కొన్ని పెద్ద మార్పులు చేసింది. దీని ప్రకారం, 12 శాతం, 28 శాతం GST స్లాబ్‌లను తొలగించి, 5 శాతం, 18 శాతం కలిగిన రెండు స్లాబ్‌లను ఉంచారు. ఆరోగ్యానికి హాని కలిగించే వాటితో పాటు కొన్ని లగ్జరీ వస్తువులపై 40 శాతం పన్ను విధిస్తామని ప్రకటించారు. కొత్త జీఎస్టీ రేట్లు సెప్టెంబర్ 22 నుండి అమలులోకి వస్తాయి. ఇప్పటివరకూ 12 శాతం లేదా 28 శాతం GST పడే వస్తువులలో చాలా వరకు ఇప్పుడు తక్కువ పన్ను స్లాబ్ కిందకు వస్తాయి. దాంతో అవి చౌకగా లభిస్తాయి. ఈ క్రమంలో ఏ వస్తువులను ఇప్పుడు కొనడం లాభదాయకం, సెప్టెంబర్ 22 వరకు ఏ వస్తువులను కొనుగోలు చేయకుండా చూడాలో ఇక్కడ తెలుసుకుందాం.

ఈ వస్తువులను కొనుగోలు చేయడానికి వేచి ఉండండి

**ఎలక్ట్రానిక్ ఐటమ్స్**

ఎయిర్ కండిషనర్లు, LED, LCD టీవీలు వంటి 32 అంగుళాల కంటే పెద్ద టెలివిజన్లు, మానిటర్లు, ప్రొజెక్టర్లు, డిష్ వాషింగ్ మెషీన్‌లపై GSTని 28 శాతం నుంచి 18 శాతానికి కేంద్రం తగ్గించింది. కనుక వీటిని సెప్టెంబర్ 22 తరువాత చౌకగా కొనవచ్చు.

**వ్యవసాయ సంబంధిత వస్తువులు**

ఎరువులపై ఇప్పుడు ఉన్న జీఎస్టీ 1218 శాతం బదులుగా 5 శాతం పన్ను పడుతుంది. ట్రాక్టర్ టైర్లు, విడిభాగాలపై కూడా GSTని 18 శాతం నుంచి 5 శాతానికి తగ్గించారు. ట్రాక్టర్ల కొనుగోలుపై ఇప్పుడు 12 శాతం ఉన్న జీఎస్టీని 5 శాతానికి తగ్గించారు. బయో ఫర్టిలైజర్స్, సూక్ష్మ పోషకాలు, బిందు సేద్యం, స్ప్రింక్లర్లు, వ్యవసాయం, కోత నూర్పిడి కోసం ఉపయోగించే యంత్రాలపై GSTని 12 శాతం నుంచి 5 శాతానికి తగ్గించారు. దీనివల్ల ఈ వస్తువులను కొనేందుకు కొన్ని రోజులు వేచిచూస్తే ప్రయోజనం ఉంటుంది.

**ఆరోగ్య సంబంధిత ఉత్పత్తులు**

థర్మామీటర్లు, ఆరోగ్య బీమా పాలసీ, జీవిత బీమా పాలసీల ప్రీమియంపై GSTని 18 శాతం నుంచి 5 శాతానికి తగ్గించారు. మెడికల్ ఆక్సిజన్, డయాగ్నస్టిక్ కిట్లు, రియేజెంట్లు, గ్లూకోమీటర్లు, టెస్ట్ స్ట్రిప్స్, కరెక్టివ్ కళ్లద్దాలపై 12 శాతం ఉన్న GSTని 5 శాతానికి మార్చారు.

**ఎడ్యుకేషన్ సంబంధిత వస్తువులు**

పెన్సిల్‌లు, షార్పనర్‌లు, మ్యాప్‌లు, చార్ట్‌లు, గ్లోబ్‌లు, క్రేయాన్‌లు, పాస్టెల్‌లు, పుస్తకాలు, నోట్‌బుక్‌లు, రబ్బరు వంటి ఎడ్యుకేషన్ సంబంధించిన వస్తువులపై జీఎస్టీ తొలగించారు. ఇంతకు ముందు వీటిపై 12 శాతం పన్ను విధించేవారు.

**చౌకగా ఆటోమొబైల్ ఉత్పత్తులు**

పెట్రోల్, పెట్రోల్ హైబ్రిడ్ కార్లు, LPG, CNG కార్లు (1200 సీసీతో పాటు 400 mm కంటే ఎక్కువ సామర్థ్యం లేనివి) వాటిపై GSTని 28 శాతం నుంచి 18 శాతానికి తగ్గిస్తామని ప్రకటించారు. సెప్టెంబర్ 22 తరువాత నుంచి ఈ రేంజ్ కార్ల ధరలు దిగొస్తున్నాయి.

# మోడీతో లోకేశ్ భేటీ

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 5,ప్రజాస్వరం**



ఆంధ్రప్రదేశ్ విద్య, పరిశ్రమలశాఖల మంత్రి నారా లోకేష్ శుక్రవారం నాడు ప్రధాని నరేంద్ర మోదీతో భేటీ అయ్యారు. ఈ కీలక భేటీలో ఏపీకి కేంద్ర సాయం, పెండింగ్ ప్రాజెక్టుల అభివృద్ధి, కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుతో పాటు రాష్ట్రంలో తాజా రాజకీయ పరిస్థితులపై ప్రధాని మోదీ, నారా లోకేష్ చర్చించినట్లు సమాచారం. ముఖ్యంగా రాష్ట్రంలో సెమీ కండక్టర్ యూనిట్ ఏర్పాటు నిర్ణయంపై ప్రధాని మోదీకి కృతజ్ఞతలు తెలిపారు మంత్రి లోకేష్. ఈ యూనిట్ ఏర్పాటు కోసం కేంద్రం ఇచ్చిన అనుమతి రాష్ట్రానికి కలిసొస్తుందన్నారు. ఈ భేటీ ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి ప్రధాని మోదీ నుంచి కీలక మద్దతు, సహకారం లభించినట్లు తెలుస్తోంది. తద్వారా రాష్ట్రంలో ఆర్థిక, పారిశ్రామిక అభివృద్ధికి కొత్త మార్గాలు తెరుచుకునే అవకాశం ఉంది.మంత్రి లోకేష్ ఈ భేటీ సమయంలో ప్రధాని మోదీకి యోగాంధ్రపై రూపొందించిన పుస్తకాన్ని అందించారు. పుస్తకం యోగాంధ్ర ప్రాంతం, అక్కడి సంస్కృతి, చరిత్ర, ప్రత్యేకతలను ప్రస్తావిస్తూ రూపొందించారు. అలాగే, విద్యారంగంలో వస్తువులపై జీఎస్టీ తగ్గించడంపై ప్రధాని మోదీకి కృతజ్ఞతలు తెలిపారు మంత్రి లోకేష్. ఈ నిర్ణయం ద్వారా విద్యార్థులు, విద్యావేత్తలు లాభపడతారని ఆయన అభిప్రాయపడ్డారు.అంతేకాక, మంత్రి లోకేష్ తన భేటీలో ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు, పరిశ్రమల స్థాపనకు సంబంధించిన ప్రగతి గురించి ప్రధానికి వివరించారు. ఇటీవల జరిగిన సింగపూర్ బృందం పర్యటన వివరాలను కూడా ప్రధాని మోదీతో పంచుకున్నారు. ఈ పర్యటన ద్వారా ఏపీకి మరిన్ని ఆర్థిక అవకాశాలు, పరిశ్రమల స్థాపన అవకాశాలు మరియు విదేశీ పెట్టుబడులను ఆకర్షించడం కోసం చేపట్టిన చర్యలు ప్రత్యేకంగా చర్చకు వచ్చాయి. నాలుగు నెలల్లోనే రెండోసారి మోదీతో భేటీ దాదాపు 45 నిమిషాల పాటు వీరి భేటీ కొనసాగింది. ప్రధాని మోదీ పిలుపు మేరకు మే 17న తన సతీమణి బ్రాహ్మణి, కుమారుడు నారా దేవాన్ష్ లతో కలిసి నారా లోకేష్ మోదీని కలిశారు. అనంతరం 4 నెలల వ్యవధిలోనే నారా లోకేష్ వ్యక్తిగతంగా ప్రధాని మోదీని కలిశారు. పలువురు కేంద్ర మంత్రులతో మంత్రి లోకేష్ వరుస భేటీలు కానున్నాయి.

# సిబిఐలో కొంత లొసుగులు ఉన్నాయని అది వాస్తవం

- **టిపిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్**

**హైదరాబాద్, ప్రజాస్వరం**

కాళేశ్వరంపై సిబిఐ విచారణ నిష్పక్షపాతంగా నిర్వహించాలని టిపిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ సూచించారు. సిబిఐలో కొంత లొసుగులు ఉన్నాయని అది వాస్తవం అని అన్నారు. కామారెడ్డిలో బహిరంగ సభ ఏర్పాటుకు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను కలుపుకుని పోతున్నామని తెలిపారు. కామారెడ్డిలో బహిరంగ సభ ఏర్పాటుకు సిఎం ఆదేశాలతో సన్నాహాలు చేస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా మహేశ్ గౌడ్ మీడియాతో చిట్ చాట్ చేశారు. ఈ నెల 15 వ తేదీకి పిసిసి పగ్గాలు చేపట్టి ఏడాది పూర్తి అయిందని, క్రమశిక్షణ విషయంలో కూడా ఎక్కడా రాజీపడలేదని తెలియజేశారు.బూత్ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేస్తున్నామని, కార్యకర్తలను పార్టీ కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేస్తున్నామని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో సిఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ముందుకు వెళతామని, ఎమ్మెల్యేలు కోరుకుంటే రేవంత్ రెడ్డే మళ్లీ సిఎం అవుతారని మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు.

# ఎట్లుండె... ఎట్లాయ్యె

**హైదరాబాద్, సెప్టెంబర్ 5, (ప్రజాస్వరం)**



శీర్షిక చదవగానే ఎక్కడో విన్నట్లు ఉంది కదా.. 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ స్లోగన్ 'ఎట్లుండె తెలంగాణ.. ఎట్లమారె తెలంగాణ'ను కాస్త మార్చాం. ఎందుకంటే ఇప్పుడు ఆ స్లోగన్ బీఆర్ఎస్‌కు సరిగ్గా సరిపోతుంది. పవర్ పాలిటిక్స్, ఆధిపత్యపోరు అంతర్గత కలహాలతో పార్టీ సతమతమవుతోంది. తెలంగాణ రాజకీయాల్లో ఒకప్పుడు తిరుగులేని శక్తిగా ఉన్న పార్టీ, ఇప్పుడు అనేక సవాళ్లను ఎదుర్కొంటోంది. ప్రత్యేక తెలంగాణ ఉద్యమంతో బలంగా ఉద్భవించి, దాదాపు ఒక దశాబ్దంపాటు అధికారంలో కొనసాగిన ఈ పార్టీ, ఇప్పుడు ఓటమి, నాయకుల బయటకు వెళ్లడం, కీలక నాయకుల దూరం వంటి సంక్షోభాలతో కొట్టుమిట్టాడుతోంది. వీటికితోడు తాజాగా అంతర్గత కొట్లాటలు క్యాడర్‌లో అనేక అనుమానాలు, ప్రశ్నలు రేకెత్తిస్తున్నాయి.బీఆర్ఎస్ అలియాస్ టీఆర్ఎస్ 2001లో కె. చంద్రశేఖర్ రావు (కేసీఆర్)నాయకత్వంలో ప్రత్యేక తెలంగాణ ఉద్యమం కోసం ఏర్పడింది. తెలంగాణ ఆకాంక్షలకు ప్రతీకగా నిలిచిన ఈ పార్టీ, 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అధికారంలోకి వచ్చింది. కేసీఆర్ వ్యూహాత్మక నాయకత్వం, హరీశ్‌రావు, కేటీఆర్, కవిత వంటి కుటుంబ సభ్యుల బలమైన మద్దతు, రాష్ట్ర ప్రజల ఆదరణతో బీఆర్ఎస్‌ను రాజకీయంగా బలమైన శక్తిగా మార్చాయి. 2014, 2018 ఎన్నికల్లో వరుస విజయాలతో పార్టీ తన ఆధిపత్యాన్ని స్థిరపరిచింది. అయితే, ఈ విజయాల వెనుక కొన్ని సమస్యలు మొదలయ్యాయి. అధికారంలో ఉండగా, బీఆర్ఎస్‌పై వ్యతిరేకత పెరగడం, ఆరోపణలు, కొన్ని విధానాలపై విమర్శలు బలపడ్డాయి. ప్రజల అసంతృప్తి, ప్రతిపక్షాల బలోపేతం క్రమంగా బీఆర్ఎస్ బలాన్ని సన్నగిల్లేలా చేశాయి.2022లో కేసీఆర్ జాతీయ రాజకీయ ఆకాంక్షలతో టీఆర్ఎస్ పేరును భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్ )గా మార్చారు. ఈ నిర్ణయం పార్టీ దృష్టిని తెలంగాణ రాజకీయాల నుంచి జాతీయ స్థాయికి మళ్లించినప్పటికీ, ఇది తెలంగాణలోని స్థానిక సమస్యల నుంచి దృష్టిని మరల్చిందనే విమర్శలు వచ్చాయి. 2023 శాసనసభ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఊహించని ఓటమిని చవిచూసింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో గులాబీ పార్టీ రాజకీయ ఆధిపత్యం క్షీణించింది.2023 ఎన్నికల ఓటమి తర్వాత, బీఆర్ఎస్‌లో అస్థిరత మరింత పెరిగింది. పలువురు ఎమ్మెల్యేలు, నాయకులు పార్టీని వీడి కాంగ్రెస్, బీజేపీలో చేరారు. ఇది పార్టీ బలాన్ని మరింత దెబ్బతీసింది. అంతేకాక, కేసీఆర్ కూతురు కవిత ఆధితప్యం కోసం పార్టీ విధానాలను తప్పు పట్టడం అగ్గి రాజేసింది. చివరకు హరీశ్‌రావు, సంతోష్‌రావు టార్గెట్‌గా చేసిన ఆరోపణలు పార్టీ నుంచి సస్పెండ్ చేసే వరకు వెళ్లాయి. కవిత, ఒకప్పుడు పార్టీలో ముఖ్యమైన నాయకురాలిగా ఉండేది. ఇప్పుడు ఆమె దూరం కావడం, ఒకవైపు కుటుంబంలోని అంతర్గత సమస్యలను సూచిస్తుండగా, మరోవైపు పార్టీలో నాయకత్వ సంక్షోభాన్ని స్పష్టం చేస్తోంది. ఈ పరిణామాలు ఆఖ యొక్క భవిష్యత్తుపై ఆందోళనలను పెంచాయి. దీంతో క్యాడర్‌లో కూడా కలవరం మొదలయ్యాయి. అధిష్టానంపై అనేక అనుమానాలు, ప్రశ్నలను రేకెత్తిస్తున్నాయి.

# సమాజంలో అధ్యాపకుల పాత్ర కీలకమైనది ఎమ్మెల్యే శ్రీ గణేష్

**సికింద్రాబాద్, ప్రజాస్వరం**

సమాజంలో విద్యార్థులకు పాఠాలు నేర్పే అధ్యాపకుల పాత్ర అత్యంత కీలకమైనదని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం నేపథ్యంలో కంటోన్మెంట్ లోని ప్రభుత్వ పాఠశాలలు,కళాశాలలకు చెందిన అధ్యాపకులను కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఉద్యోగ విరమణ పొందిన అధ్యాపకులతో పాటు ప్రస్తుతం విధులలో ఉన్న ఉపాధ్యాయులకు, లెక్చరర్లకు వారి సేవలను గుర్తించి ప్రశంస పత్రంతో పాటు అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ గణేష్ మాట్లాడుతూ భావితరాలకు విద్యను అందించే ఉపాధ్యాయులను సన్మానించుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. ప్రస్తుత విద్యా విధానంలో అనేక మార్పులు చోటు చేసుకుంటున్న నేపథ్యంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ను అన్ని పాఠశాలలో ప్రవేశపెట్టి అందరికి సాంకేతికత పట్ల మరింత పరిజ్ఞానాన్ని పెంపొందించాలని కోరారు. పాఠశాల పూర్తయిన అనంతరం బస్తీలలో విద్యార్థులకు పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే విధంగా విద్యార్థులను ప్రోత్సహించనునట్లు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యాపకులు మాట్లాడుతూ సమాజానికి ఉపాధ్యాయులుగా తాము చేస్తున్న సేవలను గుర్తించి ఎమ్మెల్యే శ్రీ గణేష్ సన్మానించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఇలాంటి ప్రోత్సాహం ఉంటే ముందుందు మరిన్ని నూతన కార్యక్రమాలు తీసుకుంటామని అధ్యాపకులు తెలిపారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY PURAM MAHESHWAR PRINTED AT HARI HARA ART PRINTERS, H.NO. 6-185, TOOPRAN, DIST. MEDAK, TELANGANA-502336. AND PUBLISHED AT H.NO. 4-50/18, KALLAKAL, VILL-KALLAKAL,(PO), KALLAKAL, (M) MANOHARABAD, DIST, MEDAK, TELANGANA-502336,
EDITOR : PURAM MAHESHWAR. RNI NO : TELTEL/2006/17154, CELL : 8008609999